ఈనాడు
అమరావతి
కృష్ణా
ఆదివారం ఆగస్టు 30, 2026

నీట్ పీజీ పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు

కానూరు: జిల్లాలో ఆదివారం జరగనున్న నీట్ పీజీ ప్రవేశ పరీక్షను సజావుగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని. ఎన్టీఆర్ జిల్ల కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. శనివారం నగరంలోని పీఎస్‌సీఎంఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, శ్రీ విజయ దుర్గ ఐటీ ఇన్ఫో సొల్యూషన్స్ కేంద్రాల్లో 843 మంది అభ్యర్థులకు ఏర్పాట్లు చేశామన్నారు. ఉదయం 9.30 నుంచి 12.30 వరకు కంప్యూటర్ ఆధారిత పరీక్షను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కృష్ణాజిల్లాలో కానూరు ఐయాన్ డిజిటల్ సెంటర్, గంగూరు ధనేకుల ఇంజినీరింగ్ కళాశాలలోను కేంద్రాలు కేటాయించారు.

అదను చూసెయ్.. అధనంగా దోచెయ్

జ్వరాలతో ప్రజల ఆందోళన
పరీక్షల పేరుతో ప్రైవేటు దందా

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే

జిల్లా వ్యాప్తంగా జ్వరాలతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అసలు వచ్చింది ఏ జ్వరమో ఏంటో అర్థం కాక సతమతమవుతున్నారు. దీంతో పరీక్షలకోసం ప్రైవేటు ఆసుపత్రులు, ల్యాబులను ఆశ్రయించడంతో ఆయా నిర్వాహకులు అందినకాడికి దోచుకుంటున్నారు. ఒంట్లో ఏ మాత్రం నలతగా ఉన్నా ఆసుపత్రుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.

మచిలీపట్నం సర్వజన ఆసుపత్రిలో రక్తపరీక్షల విభాగం వద్ద రోగులు

జిల్లా వ్యాప్తంగా కేసులు వివరాలు

నెల	నమోదు
జనవరి	1,881
ఫిబ్రవరి	1,731
మార్చి	1,378
ఏప్రిల్	1,354
మే	1,357
జూన్	1,456
జులై	1,529
ఆగస్టు	1,263

జిలాల్లో 11,909 కేసులు..

☛ జిల్లావ్యాప్తంగా ఈ ఏడాది ఇప్పటి వరకు 11,909 జ్వరాల కేసులు నమోదయ్యాయి. ఏటా వర్షాకాలంలో ఎక్కువగా కేసులు నమోదవుతుంటాయి. కానీ ఈ ఏడాది వానలు లేకున్నా జ్వరాల కేసులు నమోదవుతూనే ఉన్నాయి. మచిలీపట్నంతోపాటు జిల్లాలోని పలు ప్రధాన పట్టణాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు వస్తున్న రోగుల్లో ఎక్కువగా జ్వరపీడితులే ఉంటున్నారని వైద్యులు చెబుతున్నారు.
☛ జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో ఇప్పటివరకు 9 డెంగీ కేసులు నమోదయ్యాయి. దీంతోపాటు పెడన, ఉయ్యూరు, కంకిపాడు మండలంలోని ఉప్పులూరు, చల్లపల్లి మండలంలోని పురిటిగడ్డ, గూడూరు మండలంలోని మల్లవోలు, ఘంటసాల తదితర ప్రాంతాల్లో మొత్తం 22 కేసులు నమోదవడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

జేబులు గుల్లచేస్తూ..

అక్కడక్కడా డెంగీ కేసులు నమోదు కావడంతో ఇదే అదనుగా పరీక్ష కేంద్రాల నిర్వాహకులు, ప్రైవేటు ఆసుపత్రుల వైద్యులు వివిధ రకాల పరీక్షల పేరుతో అయినకాడికి దండుకుంటున్నారు. డెంగీ అనేది ఎలీసా పరీక్ష ద్వారా మాత్రమే నిర్ధారణ అవుతుంది. అది మచిలీపట్నం, గుడివాడ ప్రభుత్వ ఆసుపత్రులో మాత్రమే చేస్తున్నారు. ప్రజలకు అవగాహన లేక ప్రైవేటు ఆసుపత్రులు, ల్యాబ్‌లకు వెళ్లడంతో మోసపోతున్నారు. అలాంటివాటిపై అధికారులు దృష్టిసారించాల్సిన అవసరం ఉంది. ఇప్పటికైనా వైద్యఆరోగ్యశాఖాధికారులు స్పందించి ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు పరీక్షాకేంద్రాలపై విస్తృత తనిఖీలు చేసి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నవారిపై చర్యలు తీసుకోవాలి.

ఆందోళన వద్దు..

గతనెలతో పోల్చితే జ్వరాలు కొంత తగ్గుముఖం పట్టాయి. ఇప్పటికీ వివిధ ప్రాంతాల్లో కేసులు నమోదవుతున్నాయి కానీ అవి సాధారణ, వైరల్ జ్వరాలే.. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. జ్వరం లక్షణాలు ఉంటే వెంటనే ఆసుపత్రులకు వెళ్లి పరీక్షలు చేయించుకోండి. ప్రజలు కూడా ఇంటిపరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి. ప్రైవేటు ల్యాబ్‌లను కూడా తనిఖీచేస్తున్నాం. ఎక్కడైనా అధికంగా వసూలు చేసినట్లు నిర్ధారణ అయితే ఉపేక్షించం.

- డా.పీఎల్ దయాకర్, జిల్లావైద్యఆరోగ్యశాఖాధికారి

అడ్డగోలు రిజిస్ట్రేషన్లతో దోపిడీ

పవర్‌ఆఫ్ అటార్నీ ఇచ్చిన వ్యక్తి చనిపోయినా పట్టదు
న్యాయస్థానం ఇంజంక్షన్ ఆదేశాలిచ్చినా లెక్కలేదు..

ఈనాడు - అమరావతి

ఉమ్మడి కృష్ణాలో అక్రమ రిజిస్ట్రేషన్ల దందా హద్దు మీరుతోంది. నిబంధనలు గాలికొదిలి మామూళ్ల కక్కుర్తితో అడ్డగోలుగా హక్కులను మార్చేస్తున్నారు. వివాదస్పద భూములను, న్యాయస్థానాలు ఇంజంక్షన్ ఆదేశాలిచ్చిన భూములనూ ఇష్టమొచ్చినట్లు రిజిస్ట్రేషన్ చేసేస్తున్నారు. అధికారులు భారీగా ముడుపులు తీసుకుని జేబులు నింపుకొంటుంటే.. నష్టపోయిన వారేమో అర్జీలు పట్టుకుని కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు.

అంతా మాఇష్టం అన్నట్లు...

☛ గన్నవరం విమానాశ్రయం పరిధిలో విలువైన 3.43 ఎకరాల భూమిని 1996లో కొన్నారు. అమ్మిన భూమికి యజమానులు ఇద్దరికి పవర్ ఆఫ్ అటార్నీ ఇచ్చినట్లు నకిలీ పత్రం సృష్టించారు. దాన్ని ఆధారంగా చేసుకుని 2023లో 2,000 గజాల భూమిని కంకిపాడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అడ్డగోలుగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. వాస్తవానికి పవర్ ఆఫ్ అటార్నీ ఇచ్చిన ఇద్దరిలో ఒకరు 2016లో చనిపోయారు. ఇలా చనిపోతే నిబంధనల ప్రకారం పవర్ ఆఫ్ అటార్నీ చెల్లదు. అయినా కొందరు అధికారులు, సిబ్బంది, మధ్యవర్తులు భారీగా మామూళ్లు తీసుకుని అడ్డగోలుగా కథ నడిపారు. నష్టపోయిన రైతు ఫిర్యాదుతో అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేసినా ఇప్పటికీ అక్రమ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయలేదు. ☛ జగ్గయ్యపేట పరిధిలోని తొర్రగుంటపాలెం ఓ కుటుంబం 50 ఏళ్లగా నివాసం ఉంటోంది. వారి దగ్గర ఇళ్ల స్థలాల హక్కు స్వాధీన పత్రాలు కూడా ఉన్నాయి. గ్రామంలో మరో వర్గంతో భూ వివాదాల నేపథ్యంలో న్యాయస్థానం ఇంజంక్షన్ ఆర్డర్ ఇచ్చింది. న్యాయస్థానం ఉత్తర్వులు సైతం లెక్క చేయకుండా కొద్దిరోజుల కిందట ఇష్టారాజ్యంగా రిజిస్ట్రేషన్ చేశారు. ఈ వ్యవహారంలో రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు, సిబ్బంది భారీగా ముడుపులు తీసుకున్నట్లు తెలుస్తోంది.

ఇష్టారాజ్యంగా...

☛ ఉమ్మడి జిల్లాలో చాలా కార్యాలయాల్లో మధ్యవర్తులు, అధికారులు, సిబ్బంది కుమ్మక్కయి కథ నడిపిస్తున్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా. . దస్త్రం కదలటం లేదు. నేరుగా వెళ్లి రిజిస్ట్రేషన్ చేయించుకోవటం దాదాపు అసాధ్యమే. ఒక వెళ్లినా కాళ్లరిగేలా తిరగటమే తప్ప పని చేయటంలేదు.
☛ సాధారణ రిజిస్ట్రేషన్లకు కమీషన్లు తీసుకోవటం సర్వసాధారణం కాగా.. కోర్టు ఉత్తర్వులున్న భూములు, రుణాలు తీసుకుని మార్ట్‌గేజ్‌లో ఉన్నవి, పవర్ ఆఫ్ అటార్నీ ఇచ్చిన వారు చనిపోయిన భూములైనా.. మామూళ్లు ఇస్తే చాలు అడ్డగోలుగా రిజిస్ట్రేషన్ చేసేస్తున్నారు. ఒక్కో రిజిస్ట్రేషన్‌కు రూ. లక్షల్లో బాదేస్తున్నారు.

ఎగుడు దిగుడు..

రహదారి కుంగిపోవడంతో ప్రమాదాలకు కారణమవుతూ..

అంతవరకూ బాగానే ఉన్న రహదారి ఒక్కసారిగా కుంగిపోయి.. ఎగుడు దిగుడుగా మారడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. కండ్రిక కూడలి నుంచి రామవరప్పాడు వచ్చే అంతరవలయ రహదారిలో ముస్తాబాద వెళ్లే రమా కూడలి వద్ద కనిపించిన చిత్రమిది. భారీ వాహనాలు రాకపోకలు సాగించే మార్గంలో తక్షణమే మరమ్మతులు చేసి ప్రమాదాలు నివారించాలని వాహనచోదకులు కోరుతున్నారు.

- ఈనాడు, అమరావతి

RAILWAY RECRUITMENT BOARD
ANNUAL CALENDAR RECRUITMENTS
Notification Released
JUNIOR ENGINEER 4028 VACANCIES
LAST DATE:13-9-26
NOTIFICATIONS SOON : NTPC/JE/GROUP-D/RPF/PARAMEDICAL
మా ప్రత్యేకతలు :
☞ 2000 పేజీల మెటీరియల్ (తెలుగు / ఇంగ్లీషులలో)
☞ తెలుగు మీడియంలో క్లాసుల నిర్వహణ
☞ అనుభవజ్ఞులైన విషయ నిపుణులచే బోధన
☞ ప్రతిరోజూ 8 గంటల చొప్పున కోచింగ్
☞ లైబ్రరీ సదుపాయం, ఆన్‌లైన్ మోడల్ టెస్ట్‌ల నిర్వహణ
తెలుగు మీడియం క్లాసులు ప్రారంభం 23-9-2026 (1.30pm - 8.00pm)
Sreedhar's COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com

Exclusive
SSC
(Staff Selection Commission)
CGL / CHSL / MTS / GD CONSTABLES
and All other Competitive Exams
Batches on 2-9-2026 (1.30 pm - 8.00 pm)
Sreedhar's COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com

కాలువలకు 9,302 క్యూసెక్కుల నీరు

ఎన్టీఆర్ కలెక్టరేట్: పట్టిసీమ నీటికి స్థానికంగా కృష్ణా నదిలో మునేటి వరద తోడైంది. దీంతో కృష్ణా డెల్టాలోని పంట కాలువలకు శనివారం నీటి విడుదలను పెంచారు. ఆంధ్రా-తెలంగాణ సరిహద్దులో కురిసిన వానలకు వైరా, కట్టలేరుల నుంచి నీరు వచ్చి చేరుతోంది. దీంతో మునేటి నుంచి ప్రకాశం బ్యారేజీకి 3,000 క్యూసెక్కుల వరద వస్తోంది. ప్రకాశం బ్యారేజీ నుంచి మొత్తం 9,302 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. వీటిలో కృష్ణా తూర్పు ప్రధాన కాలువకు 5,118, కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు 4,012, గుంటూరు ఛానల్‌కు 172 క్యూసెక్కులు ఇస్తున్నారు.

NOTIFICATION RELEASED
SBI CLERK 9766 VACANCIES
Last Date : 31-8-2026
Qlf: Any Graduate, Age: 20-28 years
EXAMS : PRELIMS in SEP-2026, MAINS in NOV-2026
Batches on 2-9-2026 (10 am - 1 pm)
Sreedhar's COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com

సత్వరం స్థాపించాలి.. పనులు వేగవంతమవ్వాలి..!

మల్లవల్లి పారిశ్రామికవాడపై ప్రత్యేక శ్రద్ధ
కార్యకలాపాలు ప్రారంభించని వారికి నోటీసులు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే

వైకాపా హయాంలో పూర్తి నిరాదరణకు గురైన కృష్ణాజిల్లా గన్నవరం నియోజకవర్గంలోని మల్లవల్లి పారిశ్రామికవాడపై ప్రత్యేక దృష్టి పెట్టిన కూటమి ప్రభుత్వం భూ కేటాయింపులు వేగవంతం చేసింది. కక్ష సాధింపు చందంగా భూముల ధరలు అమాంతం పెంచేసి, చెల్లింపులు జరపలేదనే సాకుతో నాటి పాలకులు స్థల కేటాయింపులు రద్దు చేయడంతో వెనుదిరిగిన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఊతమిచ్చేలా చకచకా చర్యలు చేపట్టింది. ఈ క్రమంలోనే గతేడాది 377 మందికి ప్లాట్లు కేటాయించారు. కానీ వీరిలో దాదాపు 200 మంది కార్యకలాపాలు ప్రారంభించకపోవడంతో వారికి నోటీసులు జారీ చేస్తున్నారు.

పరిశ్రమల జోరు: మొత్తం 2015లో 1,360 ఎకరాల విస్తీర్ణంలో ఏపీఐఐసీ ఆధ్వర్యంలో పారిశ్రామికవాడకు అంకురార్పణ జరిగింది. నాటి తెదేపా ప్రభుత్వ చొరవతో పరిశ్రమల స్థాపనకు అనేక మంది ఆసక్తి చూపారు. ఈ క్రమంలోనే అశోక్ లేలాండ్, రైల్ నీర్, పార్లే ఆగ్రో, హెరిటేజ్, మోహన్ స్పింటెక్స్, శివతార వంటి అనేక యూనిట్ల ఏర్పాటుకు వీలుగా కార్యాచరణ మొదలైంది. ఆ తర్వాత వైకాపా హయాంలో ఎక్కడివక్కడే స్తంభించిపోయాయి. 2024లో కూటమి అధికారంలోకి రాగానే ఒక్కొక్కటిగా యూనిట్లు ప్రారంభమయ్యాయి.

అడ్డంకులు తొలగించి: భూముల ధర పెంపు, విజిలెన్స్ విచారణలు, కోర్టు కేసులతో గత ప్రభుత్వ హయాంలో పరిశ్రమల స్థాపన స్తంభించిపోయింది. పెంచిన ధర చెల్లించలేదనే సాకుతో కేటాయించిన భూముల్ని వైకాపా ప్రభుత్వం రద్దు చేయడంతో తెలంగాణ నుంచి ఎంతో ఉత్సాహంగా వచ్చిన సూక్ష్మ, చిన్న తరహా పారిశ్రామికవేత్తలు సైతం వెనుదిరిగి వెళ్లిపోయారు. వీరిని వెనక్కి రప్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఎకరా ధరను రూ. 89.16 లక్షల నుంచి రూ. 16.50లక్షలకు తగ్గించి భూములు కేటాయించేలా 2024 అక్టోబరులోనే జీవో జారీ చేయించారు. ఈ మేరకు గతేడాది మేలో 377 మందికి ప్లాట్లు కేటాయించారు.

నోటీసులు జారీ: మొత్తం 377 మందికి లాటరీ విధానంలో ప్లాట్లు కేటాయించగా అందులో 316 మంది తమ యూనిట్లు రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారు. ఏడాది వ్యవధిలో దాదాపు 100 మంది కార్యకలాపాలు ప్రారంభించడంతో కొన్ని యూనిట్లు అందుబాటులోకి వచ్చాయి. కానీ 193 మంది ఎలాంటి పనులు చేపట్టకపోవడాన్ని గుర్తించిన ఏపీఐఐసీ అధికారులు ఇటీవలే వారికి నోటీసులు జారీ చేశారు. నిబంధనల ప్రకారం రెండేళ్లలోపుగా యూనిట్లు నెలకొల్పాల్సి ఉందని, లేకుంటే కేటాయింపులు రద్దు చేసి, వేరేవారికి భూములు ఇస్తామని అందులో పేర్కొన్నారు. గతంలో మెరకకు మట్టి, రబ్బీసు దొరకడం లేదని చెప్పడంతో కలెక్టర్ డీకే బాలాజీ చొరవ తీసుకుని సమస్యకు పరిష్కారం చూపారు. అయినా కొందరు అదే సాకులు చెబుతున్నట్లు సమాచారం.

WANTED
1. PALM OIL PRODUCTION MANAGER: With 5 Years Experience able to manage Production Activities to work in Ghana, West Africa
2. PALM PLANTATION SUPERVISORS: Having Experience in Growing Palm Plantation to work in Ghana, West Africa.
Contact:9494959595
Email: rvripl@gmail.com
Address:
2-1-59, Opp:Subhadra Arcade Complex, 4th floor, Bhanugudi Junction, Kakinada-533004

పేరుకే తనిఖీలు.. ప్లేటులో రోగాలు

బెజవాడ హోటళ్లలో దారుణంగా.. వంట గదులు
జరిమానాలతో సరిపెడుతున్న అధికారులు

ఈనాడు, అమరావతి

పరిశీలన

విజయవాడలో అత్యధిక హోటళ్ల వంట గదుల్లో అసలు పరిశుభ్రత మాటే కనిపించదు. అందుకే అధికారులు ఎప్పుడు తనిఖీలు చేపట్టినా.. ప్రధానంగా బయటపడేది వంట గదుల్లో అపరిశుభ్రత, నిల్వ చేసిన మాంసం, కూరగాయలు, వండిన ఆహారమే. అక్కడే వండటం.. ఆ పక్కనే చెత్తను పడేయడం.. ఈగలు, దోమలు, బల్లులు, బొద్దింకలు, ఎలుకలు.. ఒకటి కాదు.. అన్ని జీవాలు అక్కడే కన్పిస్తుంటాయి. అందుకే కొద్దికాలం కిందట నగరంలో ఓ హోటల్‌లో బిర్యానీలో బల్లి కన్పించింది. మరో హోటల్‌లో ఇలాగే ఓ జెర్రి కన్పించింది. ఇక మళ్లీ మళ్లీ వాడే నూనెలు, ప్రమాదకర రంగులు. . ప్రజల ప్రాణాలనే హరిస్తున్నాయి.

35 వేలుపైమాటే..

ఉమ్మడి కృష్ణాలో 35 వేలకుపైగా హోటళ్లు, మెస్‌లు, టిఫిన్ సెంటర్లున్నాయి. వీటిలో 80 శాతంపైగా వంట గదుల్లో, ఆహారం తయారీ ప్రాంతాల్లో పరిశుభ్రత ఊసేలేదు. తాజాగా నగరపాలిక అధికారులు హోటళ్లు, రెస్టారెంట్లు, జ్యూస్ షాపులు, టీస్టాళ్లలో తనిఖీలు చేయగా.. నిబంధనల ఉల్లంఘనలు కనిపించాయి. కొన్ని హోటళ్లలో వంట గదులు దారుణంగా ఉండడంతో.. జరిమానాలు వేశారు.

తరచిచూస్తే దారుణం..

☛ నగరంలోని 90 శాతంపైగా అల్పాహార హోటళ్లు, బండ్లు, పకోడీ, బజ్జీ బళ్లు వ్యాధులను వ్యాప్తిచేసే కేంద్రాలుగా మారాయి.
☛ అధికారికంగా ప్లాస్టిక్‌ను నిషేధించామని అధికారులు చెబుతుంటే.. చాలాచోట్ల ప్లాస్టిక్ రేపర్లను టిఫెన్ పొట్లాల్లో వాడుతున్నారు.
☛ వేడి సాంబారు, టీ, పాలు అన్నింటినీ ఇప్పటికీ పాలిథిన్ కవర్లలోనే వేసి ఇస్తున్నారు.
☛ పకోడీ, బజ్జీ బండ్ల దగ్గర చాలాచోట్ల న్యూస్ పేపర్లలోనే వేసి ఇస్తున్నారు. కొన్నిచోట్ల మాత్రమే పేపర్‌లో ఆకు పెట్టి ఇస్తున్నారు.
☛ మధ్యాహ్నం భోజనం, బిర్యానీ.. ప్లాస్టిక్ పూత ఉన్న ప్లేట్లలో వేడివేడిగా వేసి పార్శిల్ కట్టేస్తున్నారు.

రోగాలను కొని తెచ్చుకున్నట్టే...

☛ హోటళ్లు, కర్రీ పాయింట్లు, ఫాస్ట్ ఫుడ్ కేంద్రాల్లో కనీస నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదు. ☛ వంటల్లో వాడే నూనె పదేపదే వాడుతున్నారు. ముందురోజు ఆహారం మిగిలిపోతే.. ఫ్రిడ్జ్‌లో పెట్టి మర్నాడు వేడిచేసి అమ్మేస్తున్నారు. ☛ మాంసాహారం నెలలుగా డీప్ ఫ్రిడ్జ్‌లలో ఉంచుతున్నారు. అవి పాడైతే వాటిని ఫ్రైచేసి ఇచ్చేస్తున్నారు. ☛ వంట గదుల్లో శుభ్రత లేక.. ఆహారంలో బొద్దింకలు, పురుగులు, బల్లులు పడుతున్న ఘటనలు కోకొల్లలు. ☛ ప్రమాదకర టేస్టింగ్ సాల్ట్, రంగులను ఇప్పటికీ చాలా ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాల్లో విచ్చలవిడిగా వినియోగిస్తున్నారు.

మండల కేంద్రాల్లో అధ్వానం...

బందరు నగరపాలికలో ఏళ్లగా అసలు ప్రజారోగ్య విభాగానికి ముఖ్యఅధికారే లేరు. ఇటీవల ఒకరిని నియమించారు. జగ్గయ్యపేట, నందిగామ, తిరువూరు, ఇబ్రహీంపట్నం, గన్నవరం, గుడివాడ, పెడన, పామర్రు లాంటి పట్టణాల్లోని హోటళ్లపై అసలు అధికారుల పర్యవేక్షణే లేదు.

డయేరియాపై అప్రమత్తంగా ఉండాలి

కంకిపాడు, కంకిపాడు గ్రామీణం: డయేరియా కొత్త కేసులు నమోదు కాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని జేసీ నవీన్ సూచించారు. కంకిపాడులోని అంకమ్మతల్లి వీధిలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న ప్రత్యేక వైద్య శిబిరాన్ని శనివారం ఆయన సందర్శించారు. మాట్లాడుతూ.. సమస్యాత్మక ప్రాంతాలు గుర్తించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

WANTED FOR MODEL DAIRY
CASHIER : Well Experienced
Qualification : Any Degree, Candidates With Good Accounting & Tally skills and 10 to 15 Years of relevant experience.
Interested candidates may contact immediately.
MODEL DAIRY PVT. LTD.
Airport Road, Nidamanuru, Vijayawada.
Cell : 98485 47775
email : modeldairy111@yahoo.com

కర్షకా.. 2 రోజులే సమయం

బీమా ప్రీమియం చెల్లించని చాలా మంది రైతులు
గడువు పెంచాలని విజ్ఞప్తి

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే

ఎల్‌నినో కారణంగా నెలకొన్న వర్షాభావ పరిస్థితులతో అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి ప్రతికూల పరిస్థితుల్లో రైతులను ఆదుకోవాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఫసల్‌బీమా యోజన పథకాన్ని ప్రవేశపెట్టింది. ఆ గడువు ఈ నెలాఖరుతో ముగుస్తున్నందున త్వరితగతిన బీమా ప్రీమియం చెల్లించాలని అధికారులు విజ్ఞప్తి చేస్తుండగా.. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలు గుర్తించి గడువు పెంచేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

సమస్యలివే..

జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు దాదాపు 1.27 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో వరిపంట సాగైతే 33,652 హెక్టార్ల వరకు మాత్రమే 47,187మంది రైతులే ప్రీమియం చెల్లించారు. బీమా చెల్లించేందుకు వెళ్తే వివిధ రకాల సాంకేతిక సమస్యలతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రుణాలు తీసుకున్న వారికి బ్యాంకులే ప్రీమియం చెల్లిస్తున్నాయి. కౌలు రైతులు, ఇతర సమస్యలు ఉన్నవారు బయట కామన్‌సర్వీసు కేంద్రాలకు వెళ్తే సర్వర్ సమస్య ఎదురవడం.. మరికొందరు ఎకరానికి రూ. 830 ప్రీమియం ఉంటే రూ.1000లు అడుగుతున్నారని రైతులు వాపోతున్నారు.

పంట నమోదు కూడా..

జిల్లాలో ఈ పాటికే సాగు పూర్తి కావాల్సి ఉన్నా శనివారం గుడ్లవల్లేరు మండలంలోని రెడ్డిపాలెం, పెడన మండలంలోని నడుపూరు తదితర ప్రాంతాల్లో రైతులు నాట్లు వేస్తున్నారు. నాగాయలంక, కోడూరు, అవనిగడ్డ, బందరు లాంటి శివారు ప్రాంతాల్లో ఇంకా సాగు చేయడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు. బీమా చెల్లించాలంటే ఈ క్రాప్ నమోదు తప్పనిసరి. కానీ చాలాచోట్ల పంట నమోదు కాలేదు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 60 శాంత పంటలు మాత్రమే ఈ క్రాప్‌లో నమోదైనట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇలాంటి సమస్యలే బీమా చెల్లించేందుకు ఆటంకంగా మారుతున్నాయి.

మూడు ఎకరాలకే..

నేను 14 ఎకరాలకు ప్రీమియం చెల్లించాల్సి ఉంది. ఏవోని అడిగితే ఆన్‌లైన్‌లో చెల్లించుకునే లింకు పంపించారు. దాని ద్వారా 3 ఎకరాలకు చెల్లించా. తర్వాత నుంచి సాంకేతిక సమస్యలతో చెల్లించలేకపోయా. మా కుటుంబ సభ్యుల్లోనే దాదాపు 70 ఎకరాలకు బీమా చేయించాల్సి ఉంది. మరో 15 రోజులు గడువు పెంచితే నా లాంటి వందల మందికి మేలు కలుగుతుంది.

- చీడేపూడి ఏడుకొండలు, మల్లవోలు, గూడూరు మండలం

త్వరపడండి..

ప్రీమియం చెల్లించేందుకు రెండురోజులే గడువు ఉన్నందున రైతులంతా త్వరపడాలి. కొన్నిచోట్ల సాంకేతిక సమస్యలు ఉన్నట్లు మా దృష్టికి రావడంతో.. వెంటనే ఉన్నతాధికారులకు వివరించాం. గడువు పెంచాలని అడుగుతున్న విషయాన్ని కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం. అయితే రైతులు ఆలస్యం చేయకుండా ఉన్న గడువులోనే ప్రీమియం చెల్లించేలా చూడండి.

- కె.జ్యోతిరమణి, జిల్లా వ్యవసాయశాఖాధికారి

కలగదా కనువిప్పు



జాతీయ రహదారుల పైవంతెనల నిర్వహణ అధ్వానంగా ఉంది. వంతెన గోడల రంధ్రాల నుంచి మొక్కలు మొలిచి చెట్లవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. తీగ జాతి మొక్కలు, రావి, మర్రిచెట్ల వేర్లు లోపలికి చొచ్చుకుపోయి వంతెన గోడలు బలహీనపడి దెబ్బతినే అవకాశం ఉంది. పామర్రు మండలం కురుమద్దాలి జాతీయ రహదారి పైవంతెన గోడల దుస్థితి ఇది. సంబంధిత అధికారులు స్పందించి వెంటనే తొలగించాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు. **-ఈనాడు, కృష్ణా**

బాలికపై వృద్ధుడి అఘాయిత్యం

మగ బిడ్డకు జన్మనివ్వడంతో విషయం వెలుగులోకి..
రేపల్లె ఆసుపత్రి వైద్యుల సమాచారంతో పోక్సో కేసు నమోదు

ఈనాడు-అమరావతి, న్యూస్‌టుడే-అవనిగడ్డ, గ్రామీణం: పదమూడేళ్ల పసితనంపై 57 ఏళ్ల వృద్ధుడు అఘాయిత్యానికి పాల్పడ్డాడు. బాలిక కొండంత భవిష్యత్తును ఛిన్నాభిన్నం చేశాడు. మనవరాలి వయసున్న బాలిక అన్న కనీస విచక్షణ లేకుండా దారుణానికి తెగబడ్డాడు. పరువు పోతుందన్న భయంతో కుటుంబ సభ్యులు తొమ్మిది నెలలపాటు గుట్టుగా ఉన్నా.. శుక్రవారం బాలిక మగబిడ్డకు జన్మనివ్వడంతో కృష్ణా జిల్లా అవనిగడ్డ మండలంలో జరిగిన ఈ దారుణం ఆలస్యంగా వెలుగు చూసింది.

పరువు కోసం దాచిపెట్టి..

అవనిగడ్డ మండలంలోని ఓ గ్రామంలో బాలిక 8వ తరగతి చదువుతోంది. గుంటూరు జిల్లాకు చెందిన 57 ఏళ్ల ఓ ఆర్ఎంపీ 15 ఏళ్లుగా గ్రామంలో వైద్యం చేస్తున్నాడు. వైద్యం చేసేందుకు గ్రామంలో తిరుగుతున్న క్రమంలో బాలికకు మాయ మాటలు చెప్పి లోబర్చుకున్నాడు. పలుమార్లు అత్యాచారం చేయగా 9 నెలల క్రితమే ఆమె గర్భం దాల్చింది. గ్రామంలో విషయం బయట పడితే పరువు పోతుందన్న ఉద్దేశంతో కుటుంబ సభ్యులు ఈ విషయం బయటికి చెప్పలేదు. బాలిక మాత్రం యథావిధిగా పాఠశాలకు వెళుతోంది. ఈ క్రమంలో ఉపాధ్యాయినులు కడుపు ఎత్తుగా ఉన్నట్లు గుర్తించి పలుసార్లు ప్రశ్నించారు. బాలిక మాత్రం పొంతన లేని సమాధానం చెబుతూ దాట వేసుకొచ్చింది.

ఆసుపత్రికి తీసుకువెళ్లడంతో వెలుగులోకి..

శుక్రవారం బాలికకు నొప్పులు రావడంతో బాపట్ల జిల్లా రేపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మగ బిడ్డ పుట్టాడు. బాలికను చూసిన వైద్యులు ఆధార్ ద్వారా వయసు పరిశీలించి మైనర్‌గా నిర్ధారించుకున్న తర్వాత స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు అవనిగడ్డ పోలీసులకు చెప్పడంతో బాలికను, తల్లిదండ్రులను విచారించి నిందితుడి వివరాలు తెలుసుకుని పోక్సో కేసు నమోదు చేశారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. న్యాయస్థానంలో హాజరు పరచగా నిందితుడికి 14 రోజుల రిమాండ్ విధించారు. సాధారణంగా పోక్సో కేసులో బాధిత బాలికల వివరాలు గోప్యంగా ఉంచుతారు. ఈ కేసులో పోలీసులు ఎవరు అడిగినా నిందితుడి పేరు, వివరాలేవీ చెప్పకపోవటం గమనార్హం.

MRB PRUTHVI TOYOTA
Build Your Career With Us
Locations: Vijayawada | Eluru
➤ SALES EXECUTIVES ➤ SERVICE ADVISOR
➤ ACCESSORIES INCHARGE ➤ SALES MANAGER

Contact us to schedule your interview
8712424389 | 8712628425
Send Your Resume: hr_vj04a@pruthvitoyota.com

ఆదర్శమూర్తికి అశ్రునివాళి

జననం 25-05-1945
మరణం 19-08-2026
కీ॥శే॥ శ్రీ మరీదు వెంకట నాంచారరావు (స్వామి) గారు
(ఆంధ్రా టైప్ ఇనిస్టిట్యూట్ అధినేత స్వామి గారు)
తరతరాలకు తరగని మంచితనం, మధురిమలను పంచి ఇచ్చిన మానవతామూర్తి, కుటుంబ ఉన్నతితోపాటు సమాజ అభివృద్ధికై నిరంతరం కృషి చేసిన మీరు మా నుండి దూరమవడం మాకు తీరని లోటు. మీ పవిత్రాత్మకు శాంతి చేకూరాలని ఆ మహాదేవుని ప్రార్థిస్తూ.. - కుటుంబ సభ్యులు
పెద్దకర్మ: ది. 31-08-2026 సోమవారం విజయవాడ పటమట ఆటోనగర్ బస్ టెర్మినల్ ఎదురుగా సాయిబాబా కళ్యాణ మండపం నందు జరుపబడును. ✆ 91601 76740

(c) eenadu

తెలుగు వికాసానికి గిడుగు సేవలు చిరస్మరణీయం

రామమూర్తి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్ బాలాజీ

కలెక్టరేట్(మచిలీపట్నం), న్యూస్‌టుడే: తెలుగు భాషా వికాసానికి గిడుగు రామమూర్తి చేసిన సేవలు చిరస్మరణీయమని కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. గిడుగు జయంతిని పురస్కరించుకుని కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బహుముఖ ప్రజ్ఞాశాలి గిడుగు రామ్మూర్తి పంతులు తెలుగు భాష అభివృద్ధికి చేసిన కృషి తరతరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. ఇన్‌ఛార్జి డీఆర్వో పోతురాజు, కలెక్టర్ వివిధ విభాగాల సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

కమ్మనైనది అమ్మ భాష

గిడుగు చిత్రపటం వద్ద కళాశాల పాలక వర్గం, విద్యార్థులు

గుడివాడ, న్యూస్‌టుడే: కమ్మనైనది అమ్మ భాష అని, అందుకే అది మంచుకన్నా చల్లనైనదని విశ్రాంత డైట్ ప్రిన్సిపల్ ఎం.వి.జి. ఆంజనేయులు పేర్కొన్నారు. స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో తెలుగు విభాగం, కళాపీఠం సంయుక్త ఆధ్వర్యంలో వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు రామమూర్తి పంతులు జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. పలువురు వక్తలు తెలుగు భాషాభివృద్ధికి రామమూర్తి పంతులు చేసిన కృషిని కొనియాడారు. కరస్పాండెంట్ కె.ఎస్.అప్పారావు, ప్రిన్సిపల్ డాక్టర్ పీజేఎస్.కుమార్, కళాపీఠం కన్వీనర్ డాక్టర్ డి.ఎస్.ప్రత్యూష, అధ్యాపకులు పాల్గొన్నారు. మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి విద్యార్థులకు పలు రకాల క్రీడలలో పోటీలను నిర్వహించారు.

ఒక్క బస్సే ఆధారం.. ఆటోలతో ఆర్థిక భారం

30 వేల మంది గ్రామీణులకు కష్టాలు

అదనపు సర్వీసులు నడపాలని విజ్ఞప్తి

నున్న, న్యూస్‌టుడే

అంబాపురం-పాములకాలువ సెంటర్: ఆటోని ఆశ్రయిస్తున్న మహిళలు

విజయవాడ గ్రామీణ మండలంలోని అంబాపురం, పి.నైనవరం, పాతపాడు, కుందావారి కండ్రిక, నున్న గ్రామాలకు సరైన బస్సు సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సుమారు 30 వేల మంది నివసిస్తున్న ఈ ప్రాంతాలకు ప్రస్తుతం ఒక్క బస్సే ఆధారం. అది కూడా నిర్ణీత సమయానికి వస్తుందని చెప్పలేని పరిస్థితి. విద్యార్థులు, ఉద్యోగులు, కార్మికులు నగరానికి వెళ్లేందుకు అవస్థలు తప్పడంలేదు.

31కే సర్వీసు విజయవాడ బస్టాండ్ నుంచి కేఆర్ మార్కెట్, పంజాసెంటర్, కొత్తపేట, చిట్టినగర్, పాల ఫ్యాక్టరీ, జక్కంపూడి కాలనీ రింగ్, పాములకాలువ, అంబాపురం, పి.నైనవరం, పాతపాడు, కుందావారి కండ్రిక మీదుగా నున్న సమీపం వరకు వెళ్లి తిరిగి అదే మార్గంలో బస్టాండ్‌కు చేరుకుంటుంది. ఇలా ఒక్క బస్సుపైనే వేలాది మంది ఆధారపడడంతో రద్దీ ఎక్కువైంది. దీంతో చాలామంది ఆటోల్ని ఆశ్రయిస్తున్నారు. ఇదే అదునుగా కొందరు ఆటో డ్రైవర్లు అధిక ఛార్జీలు వసూలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. రాత్రి వేళ

భద్రత విషయంలో ఆందోళన..

భద్రత విషయంలో ఆందోళన చెందుతున్నట్లు తెలిపారు. షేరింగ్ సర్వీసులు లేకపోవడంతో ఒక్కో ప్రయాణానికి రూ.300 నుంచి రూ.500 వరకు తమపై భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ☛ పాతబస్తీ నుంచి జక్కంపూడి కాలనీ వరకు 03, 11, 31 నెంబరు సర్వీసులు వస్తున్నాయి. వాటిని అంబాపురం, పి.నైనవరం, నున్న వరకు నడిపేలా ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. తమ సమస్యపై దృష్టి సారించాలని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుకు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఈ శ్రావణ మాసంలో మీ ఈనాడు పెళ్లిపందిరితో... సంతోషకరమైన పెళ్లిళ్లకు శ్రీకారం!

అన్ని కులాల ప్రభుత్వ ఉద్యోగ అవివాహిత వధూవరులకు సువర్ణావకాశం

నేడు, రేపు అన్ని కులాల ప్రభుత్వ ఉద్యోగ అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, నేడు, రేపు **అన్ని కులాల ప్రభుత్వ ఉద్యోగ** అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. **విజయవాడ ఆటోనగర్‌లోని స్టాలిన్ కార్పొరేట్ బిల్డింగ్, బి బ్లాక్, 3వ అంతస్తులోని ఈనాడు కార్యాలయం వేదిక**గా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు, రేపు (30 ఆదివారం & 31 సోమవారం, ఆగస్టు 2026)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

నోట్: ఈ శ్రావణమాసంలో ప్రతి ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ నమోదుతో ★ ఒక నెల ప్రొఫైల్ హైలైటర్ (మీ ప్రొఫైల్‌ను ఎక్కువ మంది చూసుకునే అవకాశం) ★ అపరిమిత ఎక్స్‌ప్రెస్ ఇంట్రెస్ట్‌లు (మీకు నచ్చిన సంబంధాలకు ఆసక్తి తెలియజేసే అవకాశం)

మరిన్ని వివరాలకు: **95501 28306** & **92475 20500** ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

భూముల రక్షణకు బ్లాక్ చైన్ దోహదం

గన్నవరం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో సందర్శనకు వచ్చిన సీసీఎల్ఏ జయలక్ష్మి

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: దూర ప్రాంతాల్లో ఉన్నా మన భూమి సురక్షితంగా ఉండేందుకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన 'మీ భూమి- బ్లాక్ చైన్' ఎంతో దోహదపడుతుందని చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ (సీసీఎల్ఏ) జయలక్ష్మి పేర్కొన్నారు. ఈ వ్యవస్థను పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్న గన్నవరం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఆ శాఖ ఉన్నతాధికారులతో కలిసి ఆమె శనివారం సందర్శించారు. వ్యవస్థ అమలులో ఎదురయ్యే ఇబ్బందులను రెవెన్యూ, రిజిస్ట్రార్, సర్వే విభాగాలకు చెందిన అధికారులను అడిగి తెలుసుకున్నారు. వారి సందేహాలను నివృత్తి చేశారు. భూమికి బ్లాక్ చైన్ ఐడీ ఉంటుందని, ఆ ప్రక్రియ మొత్తం లైవ్ సిస్టమ్‌లో జరుగుతోందన్నారు. రీసర్వే ప్రకారం ఎటువంటి డేటా ఉందో దాని ఆధారంగానే రిజిస్ట్రేషన్లు జరుగుతాయని పేర్కొన్నారు. తొలుత ఈ వ్యవస్థను ఏడు మండలాల్లో అమలు చేస్తున్నామని.. రాష్ట్ర వ్యాప్తంగా రీసర్వే జరిగిన 8,400 గ్రామాల్లో వెబ్‌ల్యాండ్‌లో డేటాను మాత్రమే రిజిస్ట్రేషన్‌కు వినియోగించుకుంటున్నట్లు వెల్లడించారు. మరో రెండు నెలల్లో బ్లాక్ చైన్ విధానాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అందుబాటులోకి తీసుకురానున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో బాలసుబ్రహ్మణ్యం, సబ్‌రిజిస్ట్రార్ ప్రసాద్, తహసీల్దార్ వెంకటశివయ్య తదితరులు పాల్గొన్నారు.

మచిలీపట్నం, శివమొగ్గ టౌన్ మధ్య ప్రత్యేక రైలు

విజయవాడ(రైల్వేస్టేషన్): ప్రయాణికుల సౌకర్యార్థం మచిలీపట్నం, శివమొగ్గ టౌన్ మధ్య ప్రత్యేక రైలు నడుపుతున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రైలు నంబరు 07217 ప్రత్యేక రైలు ఈ నెల 30వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 3.55కి మచిలీపట్నంలో బయలుదేరి సోమవారం మధ్యాహ్నం 3గంటలకు శివమొగ్గ టౌన్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఇదే రైలు 07218 శివమొగ్గ టౌన్‌లో సెప్టెంబరు 2వ తేదీ సాయంత్రం 5.40కి బయలుదేరి మరుసటిరోజు మధ్యాహ్నం 3.55కి మచిలీపట్నం చేరుతుంది. ఈ రైలు గుడివాడ, విజయవాడ, కృష్ణకెనాల్, గుంటూరు, నరసరావుపేట, దొనకొండ, మార్కాపురం, కంభం, గిద్దలూరు, నంద్యాల, బేతంచర్ల, డోన్, గుత్తి, అనంతపురం, ధర్మవరం, సత్యసాయి ప్రశాంతి నిలయం, హిందూపురం, యలహంక, భద్రావతి స్టేషన్లలో ఆగుతుంది.

'సొంత అవసరాలకు ఏపీఎం డబ్బులు తీసుకున్నారు'

మాట్లాడుతున్న ఉదయగిరి కరుణ

మోపిదేవి, న్యూస్‌టుడే: మోపిదేవి గ్రామంలో స్త్రీనిధి పథకంలో జరిగిన అవకతవకలు, దుర్వినియోగం, అవినీతిపై బాధ్యురాలిని చేయడంపై వీవోఏ ఉదయగిరి కరుణ కన్నీళ్ల పర్యంతమైంది. శనివారం మోపిదేవిలో ఆమె విలేకరులతో మాట్లాడారు. 'కొంతమంది నేరుగా కట్టుకున్నారు. మిగిలిన సభ్యులు కిస్తీలు కట్టమని నాకు డబ్బులు ఇచ్చారు. దీన్లో వ్యక్తిగత అవసరాల కోసం రూ.1లక్ష కావాలని వెలుగు మండల ఏపీఎం తీసుకున్నారు. ఆరోపణలు వస్తే ఆయనే చూసుకుంటానని నమ్మబలికారు. దీనికి పూర్తి ఆధారం ఉంది. ఆపై కుటుంబ సభ్యుల అనారోగ్యం, తదితర కారణాలు చెప్పి విడతల వారీగా మరో రూ.4లక్షలు తీసుకున్నారు. తప్పంతా నాపై మోపి తప్పించుకోవాలని చూస్తున్నారు. విచారణకు వచ్చిన అధికారులకు తగు ఆధారాలు సమర్పించాను. విచారించి బాధ్యుల్ని గుర్తించాల'ని డిమాండ్ చేశారు. ☛ అవకతవకలపై వీవోఏ కరుణ చేసిన ఆరోపణలను మండల వెలుగు ప్రాజెక్టు ఏపీఎం శ్రీనివాస్ ఖండించారు. తాను ఆమె దగ్గర రూ.5లక్షలు తీసుకున్నాననేది అవాస్తవమన్నారు. విచారణను పక్కదోవ పట్టించేందుకే ఆమె అలా మాట్లాడుతున్నారన్నారు.

అడ్వాన్స్‌డ్ డ్రోన్‌తో..
గంజాయి కట్టడిపై వినూత్న ప్రచారం

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే

పీఎన్‌బీఎస్ సిటీ టెర్మినల్‌లో డ్రోన్‌తో చైతన్యం

సాయంత్రం 6 గంటలు.. పండిట్ నెహ్రూ బస్టేషన్.. బస్సుల కోసం ఎదురు చూస్తున్న ప్రయాణికులు ఒక్కసారిగా పోలీస్ సైరన్ విన్నారు.. ఏమైందా అని పోలీస్ వాహనం కోసం ఎదురు చూశారు. కనుచూపు మేరలో ఎక్కడా వాహనం కనిపించకపోవటంతో ఏంటా అని ఆశ్చర్యపోయారు. ఈ లోగా విజయవాడ ప్రజలకు ఎన్టీఆర్ పోలీసుల ముఖ్యవిజ్ఞప్తి అంటూ మైక్ ప్రకటన రావటంతో ఎక్కడా చుట్టూ చూశారు. తలెత్తి పైకి చూసేసరికి ఎల్ఈడీ లైట్లతో ధగధగలాడుతూ మైక్ ప్రచారం చేస్తున్న డ్రోన్‌ను చూసి ఆశ్చర్యపోయారు.

ఈగల్ ఛాలెంజ్‌పై.. : *గంజాయి తాగే వారిని పట్టిస్తే రూ.1500, అమ్మే వారిని పట్టిస్తే రూ.5 వేలు నగదు బహుమతిగా ఇస్తామని ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర బాబు ఇటీవల ప్రకటించారు. 'ఈగల్ ఛాలెంజ్'పై ఇప్పటికే విస్తృత ప్రచారం చేపట్టిన పోలీసులు తాజాగా మైక్ ఉన్న డ్రోన్‌తో ప్రచారం చేయటం ఒకింత ఆశ్చర్యం కలిగించింది. రాష్ట్రంలోనే తొలి సారిగా ఈ తరహా ప్రచారం ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ శ్రీకారం చుట్టారు. అడ్వాన్స్‌డ్ మాట్రిక్ 4టి డ్రోన్‌ను పోలీసులు ఈ ప్రచారంలో ఉపయోగించారు.*

తొలి రోజు 10 ప్రాంతాల్లో.. : *వినూత్న ప్రచారాన్ని తొలి రోజు 10 ప్రాంతాల్లో నిర్వహించారు. రాణిగారితోట, పండిట్ నెహ్రూ బస్టేషన్, ఎన్టీఆర్ కాంప్లెక్సు, లెనిన్ సెంటర్, 5వ రూట్, బీసెంట్ రోడ్డు, నక్కల రోడ్డు, పాత విజయా టాకీస్ కూడలి, అంబేడ్కర్ విగ్రహం తదితర ప్రాంతాల్లో నిర్వహించారు. గాలిలో వెళుతూ మైక్‌లో చెబుతుండంతో అంతా ఆశ్చర్యంగా చూశారు. గంజాయి సమాచారం తెలిసిన వారు 112 లేదా ఈగల్ టోల్ ఫ్రీ నంబరు 1972కు సమాచారం అందించాలంటూ ప్రచారం చేయటంతో అంతా ఆశ్చర్యంగా చూశారు. పండిట్ నెహ్రూ బస్టేషన్‌లో మహిళలైతే ఔనా నిజమా అంటూ ఆశ్చర్యపోవటం కనిపించింది.*

మాజీ మంత్రి దేవినేని ఉమాపై కేసు కొట్టివేత

కోర్టు వద్ద నాయకులతో ఉమామహేశ్వరరావు

మచిలీపట్నం కార్పొరేషన్, కొండపల్లి, న్యూస్‌టుడే: మాజీమంత్రి, తెదేపా సీనియర్ నాయకుడు దేవినేని ఉమామహేశ్వరరావు, మరికొందరిపై పెట్టిన కేసు కొట్టివేస్తూ ఎస్సీ, ఎస్టీ కేసుల విచారణ ప్రత్యేక న్యాయమూర్తి దుర్గాపూర్ణిమ శనివారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. దేవినేని ఉమా మరో 17 మంది కలిసి కుట్రతో కార్లను అడ్డగించి, కులం పేరుతో దూషించి రాళ్లతో కొట్టి గాయపరచడమే కాకుండా పోలీసుల విధులకు ఆటంకంగా కలిగించారని 2021 జులై 27న దాసరి సురేష్ ఇచ్చిన ఫిర్యాదుపై జి.కొండూరు పోలీసులు ఎస్సీ, ఎస్టీతో పాటు వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ కేసు విచారణలో భాగంగా ప్రత్యేక ఏపీపీ బోగిరెడ్డి వెంకన్నబాబు ఏడుగురు సాక్షులను విచారించగా ప్రాసిక్యూషన్ కథనానికి వ్యతిరేకంగా సాక్ష్యం ఇచ్చారు. నేరం నిరూపణ కానందున కేసు కొట్టివేస్తూ న్యాయమూర్తి తీర్పు వెల్లడించారు.

న్యాయం గెలిచింది..: కొండపల్లి అటవీప్రాంతంలో అక్రమమైనింగ్ జరుగుతుందని తెలిసి అడ్డుకోవడానికి వెళ్తే తమపై దాడిచేసిందే కాక అక్రమకేసు పెట్టారని దేవినేని ఉమా అన్నారు. పలువురు నాయకులతో కోర్టుకు వచ్చిన ఆయన మాట్లాడుతూ.. హత్యాయత్నం, కుల దూషణ, ప్రభుత్వ నిషేధ ఉత్తర్వుల ఉల్లంఘన, దాడి, అక్రమ నిర్బంధం ఇలా అక్రమంగా 14 సెక్షన్లపై కేసులు పెట్టారన్నారు. తనతోపాటు మిగిలిన వారందరూ ఎన్ని పనులు ఉన్నా ఆరేళ్లుగా మచిలీపట్నంలోని కోర్టుకు వాయిదాలకు తిరుగుతూనే ఉన్నామని, చివరికి న్యాయమే గెలిచిందన్నారు. తనపై 90 కేసులు పెట్టారని, తమ నాయకుల్లో కొందరిపై 5 నుంచి 20 కేసులు ఉన్నాయన్నారు. ఎప్పటికైనా సత్యం, న్యాయం, ధర్మమే గెలుస్తాయన్నారు.

విజయ పాల సేకరణ ధర లీటరు రూ.88కి పెంపు

- పాలకమండలి నిర్ణయం
- సెప్టెంబరు 1 నుంచి అమలు
- సుమారు లక్షన్నర మంది రైతులకు ప్రయోజనం

చిట్టినగర్, న్యూస్‌టుడే: పాల సేకరణ ధర లీటరు రూ.88కు పెంచడంతో సుమారు లక్షన్నర మంది పాడి రైతులకు ఆర్థిక ప్రయోజనం చేకూరుతుంది. చిట్టినగర్ సమీపంలోని విజయ డెయిరీ ప్రాంగణంలో పాలకమండలి సభ్యుల సమావేశం శనివారం నిర్వహించారు. పాల సేకరణ ధర పెంపుపై చర్చించారు. ప్రస్తుతం గేదె పాల సేకరణ ధర 10 శాతం వెన్న ఉన్న లీటరు పాలకు రూ.85 ఇస్తుండగా, అదనంగా రూ.3 పెంచడం వల్ల రూ.88కి చేరింది. ఆవు పాల ధర లీటరు రూ.25 ఉండగా, ఇప్పుడు రూ.4 పెంచడంతో లీటరు పాల సేకరణ ధర రూ.29కి చేరింది. పెంచిన ధరలు సెప్టెంబరు 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తున్నాయి. పశుపోషణపై ఆధారపడి జీవిస్తున్న రైతులకు ఇదొక తీపి కబురు.

రైలు నుంచి జారిపడి వ్యక్తి మృతి

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ రైల్వే స్టేషన్ పరిధిలోని రామవరప్పాడు-నిడమానూరు రైల్వే స్టేషన్ల మధ్య ఈనెల 28వ తేదీ రాత్రి గుర్తుతెలియని రైలు నుంచి జారిపడి గుర్తుతెలియని వ్యక్తి దుర్మరణం పాలయ్యాడు. రైల్వే పోలీసుల కథనం ప్రకారం.. సుమారు 60 సంవత్సరాల వయసున్న తెల్లని పొడవు చేతుల చొక్కా, తెల్లని పంచె, తెల్లని టవల్ ధరించిన వ్యక్తి రైలు నుంచి జారిపడి అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుని జేబులో గుంటూరు నుంచి విజయవాడ వరకూ టికెట్ ఉంది. ఈమేరకు గుడివాడ రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుని ఆచూకీ తెలిసిన వారు 9247585713, 9989029379 నంబర్లలో సంప్రదించాలన్నారు.

క్యాన్సర్ వచ్చిందని వ్యక్తి ఆత్మహత్య

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని వేల్పూరు గ్రామానికి చెందిన వ్యక్తి క్యాన్సర్ కారణంతో మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన నడకుదురు భగవాన్ (55) గత కొన్నేళ్లుగా క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. ఇటీవల వ్యాధి తీవ్రంగా ఉందని వైద్యులు చెప్పడంతో మనస్తాపానికి గురయ్యారు. దీంతో శుక్రవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశారు. గమనించిన కుటుంబసభ్యులు అతడిని విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కాల్వలో దూకిన మహిళ గల్లంతు

పెనమలూరు: పెనమలూరు వంతెన నుంచి ఓ మహిళ బందరు కాల్వలోకి దూకేసింది. శనివారం సాయంత్రం ఈ సంఘటన జరగ్గా ఈమె పెనమలూరు గ్రామానికి చెందిన మహిళగా తెలుస్తోంది. నాలుగు గంటల సమయంలో కాల్వలోకి దూకడానికి ప్రయత్నించగా.. స్థానిక వ్యక్తి గుర్తించి అడ్డుకొనే ప్రయత్నం చేసినప్పటికీ ఫలించలేదు. రాత్రి వరకూ గాలించినా ఆచూకీ తెలియలేదు.

ఎట్టకేలకు చిట్టీల వ్యాపారి అరెస్టు

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ ఎన్టీఆర్ కాలనీలో చిట్టీల వ్యాపారంతో పలువురిని మోసం చేసిన వారిని గుడివాడ వన్‌టౌన్ పోలీసులు ఎట్టకేలకు అరెస్టు చేసి శుక్రవారం కోర్టుకు తరలించారు. పోలీసుల కథనం ప్రకారం ఎన్టీఆర్ కాలనీలో చిట్టీల వ్యాపారంతో సభ్యుల నుంచి సేకరించిన నగదును వారికి తిరిగి చెల్లించకుండా బాధితులకే ఐపీ నోటీసులు పంపిన వ్యవహారంలో ప్రధాన నిందితురాలు మండాది మహాలక్ష్మి, ఆమె కుమారుడు మండాది రేవంత్ సాయిలను అరెస్టు చేసి కోర్టుకు తరలించగా వారికి ఏజేఎఫ్‌సీఎం కోర్టు న్యాయమూర్తి రిమాండ్ విధించారు. ఈకేసులో మరో నిందితుడు లక్ష్మి భర్త శ్రీనివాసరావు పరారీలో ఉన్నాడు. మండాది మహాలక్ష్మి, శ్రీనివాసరావు దంపతులు చిట్టీల వ్యాపారంలో 32 మందికి రూ.51.79 లక్షలను చెల్లించకుండా మోసం చేశారు. బాధితులలో 27 మందికి రూ.38.60 లక్షలు చెల్లించలేమని ఐపీ నోటీసులు పంపారు. ఈ వ్యవహారంలో ఈ నెల 16న ఇంటి సామగ్రి తరలిస్తున్న క్రమంలో బాధితులు వారిని పోలీసులకు పట్టించారు. ఈక్రమంలో ఈనెల 20న వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుల ఇంటిలో పలు కీలక ఆధారాలను సేకరించారు.

జనరేటర్ సరఫరా చేస్తానని రూ.6.25 లక్షల టోకరా

రామవరప్పాడు, న్యూస్‌టుడే: డీజిల్ జనరేటర్ సరఫరా చేస్తానంటూ ఓ సంస్థను మోసం చేసిన ఘటన పటమట పోలీస్‌స్టేషన్ పరిధి ఎనికేపాడులో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎనికేపాడులోని విజయ ఆగ్రో ప్రొడక్ట్స్ కంపెనీలో జీఎంగా పని చేస్తున్న దుర్గా రవీంద్రనాథ్ తమ సంస్థ అవసరాల కోసం 40 కేవీఏ డీజిల్ జనరేటర్‌ను కొనుగోలు చేయాలని ఆన్‌లైన్‌లో అన్వేషిస్తున్నాడు. ఈ క్రమంలో నిరంజన్ అనే వ్యక్తి విశాఖపట్నంలోని ఎస్‌డీఎల్ జనరేటర్ కంపెనీ ప్రతినిధినంటూ పరిచయం చేసుకున్నాడు. జనరేటర్ రూ.6.25 లక్షలకు సరఫరా చేస్తానని చెప్పాడు. నిందితుడు పంపిన బ్యాంకు ఖాతాకు ఈనెల 8న రెండు విడతల్లో ఆ మొత్తాన్ని చెల్లించారు. జనరేటర్ సరఫరా చేయకుండా నిరంజన్ కాలయాపన చేస్తూ వచ్చాడు. ఫోన్ కాల్స్‌కు స్పందించలేదు. అనుమానంతో విశాఖపట్నంలోని ఎస్‌డీఎల్ జనరేటర్ కంపెనీను సంప్రదించగా నిరంజన్ అనే వ్యక్తి తమకు తెలియదని, ఆ నగదు తమకు రాలేదని తేలింది. రవీంద్రనాథ్ పటమట పోలీసులకు ఫిర్యాదు చేయగా శనివారం కేసు నమోదు చేశారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 147 చికెన్ విత్ స్కిన్ - 228 చికెన్ స్కిన్‌లెస్ - 257.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 130, 139, 150 చికెన్ విత్ స్కిన్ - 250 చికెన్ స్కిన్‌లెస్ - 260.

ఎమ్మెల్యే కారును ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు

పెనమలూరు: పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ కారును శనివారం గంగూరులో ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ విజయవాడ నుంచి పెడన వెళ్తుండగా గంగూరు వద్దకు వచ్చేసరికి ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో కారు స్వల్పంగా దెబ్బ తినగా ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదు. అనంతరం ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ పెడన వెళ్లిపోయారు. తమకు ఎటువంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

పెద్ద జాతీయ పతాకం వద్ద విద్యార్థులు, నేతలు

అవనిగడ్డ, న్యూస్‌టుడే: జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా దివిసీమ సబ్‌జోన్ వ్యాయామోపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో శనివారం అవనిగడ్డలో వేడుకలు నిర్వహించారు. తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి విక్కుర్తి శ్రీనివాసరావు, జనసేన నాయకుడు మండలి వెంకట్రామ్ క్రీడా పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఈసందర్భంగా 27, 28 తేదీలలో నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన కబడ్డీ, చెస్, అథ్లెటిక్స్ పోటీలలో విజేతలకు నేతలు, డీఎస్పీ అభిషేక్ బహుమతులు ప్రదానం చేశారు. భారీ జాతీయ జెండాలతో క్రీడా జ్యోతి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సబ్‌జోన్ అసోసియేషన్ అధ్యక్షులు బీవీ వెంకటేశ్వరరావు, కార్యదర్శి బీపీఎల్.ప్రసాద్, కోశాధికారి తోట నవీన్, పలువురు వ్యాయామోపాధ్యాయులు పాల్గొన్నారు. సుమారు 2వేల మంది విద్యార్థులు జాతీయ పతాకాలతో ర్యాలీలో పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ సేవలను మరింత విస్తృతం చేయాలి

మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ, వేదికపై ఛైర్మన్ డా. డీఆర్కే ప్రసాద్, తదితరులు

కలెక్టరేట్(మచిలీపట్నం), న్యూస్‌టుడే: రెడ్‌క్రాస్ ద్వారా ప్రజలకు విస్తృతంగా సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డీకే బాలాజీ సూచించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా వార్షిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మచిలీపట్నం, ఉయ్యూరు, గుడివాడ ప్రాంతాల్లో సీపీఆర్‌పై శిక్షణ ఇచ్చేలా వర్క్‌షాప్‌లు నిర్వహించాలన్నారు. రెడ్‌క్రాస్‌కు అవసరమైన భూమిని, బ్లడ్‌బ్యాంక్ పరికరాలను సమకూర్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు చెప్పారు. ఎన్‌హెచ్‌పీసీ ద్వారా సమకూరే సీఎస్ఆర్ నిధులతో బ్లడ్‌బ్యాంక్ పరికరాలు వస్తాయన్నారు. అన్ని మండలాల్లో రక్తదాన శిబిరాలు నిర్వహించేందుకు మండలాల వారీ షెడ్యూల్ విడుదల చేయాలని సూచించారు. రెడ్‌క్రాస్ సొసైటీ ఛైర్మన్ డా.డీఆర్కే ప్రసాద్, కార్యదర్శి శంకర్‌నాథ్, డీఈవో యూవీ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. ☛ విద్యా ప్రమాణాల మెరుగుదలకు విద్యావాలంటీర్ల సేవలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. క్యాంపు కార్యాలయం నుంచి శనివారం జిల్లాలోని మండల ప్రత్యేక అధికారులు, విద్యాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి వివిధ సూచనలు చేశారు. ప్రాథమిక పాఠశాలల్లో వెనుకబడిన విద్యార్థులకు బోధన అందిస్తున్న వాలంటీర్ల సేవలను సమన్వయంతో సర్దుబాటు చేయాలన్నారు. ఆశించిన స్థాయి విద్యాప్రమాణాలు లేని ప్రాంతాలను గుర్తించి వారి సేవలను అక్కడ వినియోగించుకోవాలన్నారు. వారు ఏవిధంగా బోధిస్తున్నారో పరిశీలించి విద్యార్థుల అభ్యసనా సామర్థ్యంలో పురోగతిని గమనించాలన్నారు.

ఎస్సీల సమస్యలపై పోరాటం

మాట్లాడుతున్న లోకనాథం, వేదికపై మాల్యాద్రి, సుబ్బరావమ్మ, ప్రభాకరరెడ్డి తదితరులు

రాఘవయ్య పార్క్ కూడలి, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఎస్సీలపై కొనసాగుతున్న కులవివక్ష, అంటరానితనం, భూముల ఆక్రమణలు, శ్మశాన వాటికలు తదితర సమస్యల పరిష్కారానికి ప్రత్యక్ష కార్యాచరణకు దిగాలని రౌండ్ టేబుల్ సమావేశం పిలుపునిచ్చింది. కేవీపీఎస్, వ్యయసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఎంబీ విజ్ఞాన కేంద్రంలో సామాజిక శంఖారావంపై శనివారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సంఘాల నాయకులు మాట్లాడుతూ ఎస్సీలకు కేటాయించిన శ్మశాన భూములు ఆక్రమణలకు గురవుతున్నాయని జీవో నంబరు 1235 ప్రకారం ప్రతి దళితవాడకు శ్మశానవాటిక ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తరతరాలుగా సాగు చేస్తున్న భూములకు సంబంధించి అర్హులకు పట్టాలు అందించడంతో పాటు అసైన్డ్ భూముల్లో ఆక్రమణలను తొలగించి బాధితులకు తిరిగి అప్పగించాలన్నారు. సామాజిక శంఖారావం అధ్యయన యాత్రల్లో గుర్తించిన ప్రతి సమస్యపై జిల్లా స్థాయిలో శాఖల వారీగా ప్రత్యేక సమీక్ష నిర్వహించి అమలు ప్రణాళికతో సమస్యలను పరిష్కరించాల్సిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ చివరి వారంలో రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు, అక్టోబర్‌లో రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహించాలని నిర్ణయించారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.లోకనాథం అధ్యక్షత వహించిన కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.మాల్యాద్రి తీర్మానం ప్రవేశపెట్టారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి బి.శ్రీనివాస్, కె.ప్రభాకరరెడ్డి, రమేష్ పట్నాయక్, పటేల్, కె.సుబ్బరావమ్మ తదితరులు పాల్గొన్నారు.

బస్సుల కండిషన్‌పై అప్రమత్తత అవసరం

డిపోలో తనిఖీలు చేస్తున్న జిల్లా ప్రజారవాణా అధికారి కె.వెంకటేశ్వర్లు

గుడివాడ, న్యూస్‌టుడే: ప్రజలకు ఆర్టీసీ ద్వారా మెరుగైన సేవలు అందించాలంటే ప్రతి బస్సు కండిషన్‌లో ఉంచాలని జిల్లా ప్రజా రవాణా అధికారి కె.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. స్థానిక ఆర్టీసీ డిపో, బస్టాండును శనివారం ఆయన తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రజలను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చాలంటే బస్సుల పరిస్థితి ఎప్పటికప్పుడు గుర్తించి వాటికి అవసరమైన మరమ్మతులు చేయాలన్నారు. డ్రైవర్లు, కండక్టర్లు రహదారి భద్రత నిబంధనలను పాటించాలన్నారు. విధి నిర్వహణలో ఎదురైన సమస్యలను సిబ్బంది ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకుని రావాలన్నారు. డిపోలోని బస్సుల నిర్వహణ, గ్యారేజీలోని పనులను, నూతన బస్టాండు నిర్మాణ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం ఏ.సత్యనారాయణ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

న్యాయవాదుల సహకారంతోనే కక్షిదారులకు సత్వర న్యాయం

జిల్లా ప్రధాన న్యాయమూర్తి యామినికి జ్ఞాపిక అందిస్తున్న బీబీఏ కార్యవర్గ సభ్యులు

గవర్నర్‌పేట: కక్షిదారులకు సత్వర న్యాయం అందించేందుకు బెజవాడ బార్ అసోసియేషన్ న్యాయవాదులు ఎంతో సహకారం అందిస్తున్నారని కృష్ణా జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి.యామిని పేర్కొన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత తొలిసారిగా ఆమె విజయవాడకు వచ్చేశారు. ఈ సందర్భంగా బెజవాడ బార్ అసోసియేషన్ సందర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గతంలో తాను విజయవాడలో న్యాయాధికారిగా పని చేసిన విషయాలను గుర్తు చేసుకున్నారు. న్యాయమూర్తులు, న్యాయవాదులు సమన్వయంతో కలసి పని చేస్తేనే కక్షిదారులకు సత్వర న్యాయం అందుతుందన్నారు. ఈ సందర్భంగా బీబీఏ అధ్యక్షుడు విష్ణుభొట్ల లక్ష్మీనారాయణ న్యాయస్థానాల సముదాయంలో ఉన్న కొన్ని సమస్యలను న్యాయమూర్తికి వివరించారు. అనంతరం బీబీఏ కార్యవర్గ సభ్యులు ఇస్సంశెట్టి ఉషాజ్యోతి, వేములపల్లి పద్మజ, రామతేజ, ఎం.శ్రీకాంత్ న్యాయమూర్తికి జ్ఞాపిక అందించారు. అజయ్‌కుమార్, గంగాభవానీ, ఎం.జయకర్, కిరణ్‌బాబు, వి.జయప్రకాశ్ పాల్గొన్నారు.

కేసుల పరిష్కారానికి చొరవ

సూర్యారావుపేట: పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి సెప్టెంబరు 12న నిర్వహించే జాతీయ లోక్‌అదాలత్‌పై సన్నాహక సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. దీనిలో భాగంగా శనివారం నగరానికి చెందిన పోలీసు అధికారులతో మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ సమావేశమైంది. 12న జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో రాజీపడదగ్గ కేసులను పరిష్కరించేందుకు పోలీస్ అధికారులు చొరవ చూపాలని కోరారు.

అమరావతి ఛాంపియన్‌షిప్ పోటీల్లో సత్తా


బాస్కెట్‌బాల్ అండర్-17 బాలుర విభాగంలో మొదటి స్థానం సాధించిన ఎన్టీఆర్ జట్టు

ఈనాడు, చిత్తూరు, న్యూస్‌టుడే, తిరుపతి క్రీడలు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన అమరావతి ఛాంపియన్ షిప్ పోటీలు అంగరంగ వైభవంగా ముగిశాయి. శనివారం కబడ్డీ, హాకీ, ఖోఖో, వాలీబాల్, బాస్కెట్‌బాల్ క్రీడల ఫైనల్ పోటీలు నిర్వహించారు. విజేతలకు అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, మంత్రులు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, కొల్లు రవీంద్ర, శాప్ ఛైర్మన్ రవినాయుడు, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాస్, తిరుపతి కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు బహుమతులు అందజేశారు.

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
లైఫ్ ఈస్ బ్యూటిఫుల్	ఉ. 7 - ఉ. 9
రాశి వాసి	ఉ. 9 - ఉ. 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ. 10 - మ. 2
ఈవారం అతిథి	మ. 2 - సా. 5
టెస్ట్ డ్రైవ్	సా. 5 - రా. 7
#హాష్‌టాగ్	రా. 7 - రా. 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 9 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

మచిలీపట్నం

• మచిలీపట్నం • పెడన

కార్యకర్తలకు అండగా తెదేపా

బాధిత కుటుంబానికి చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే కాగిత

బంటుమిల్లి, న్యూస్‌టుడే: తెలుగుదేశం కార్యకర్తలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ ఎప్పుడూ అండగా ఉంటారని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. మండలంలోని కొర్లపాడుకు చెందిన తెదేపా కార్యకర్తలు బోడావుల నాగేంద్ర బాబు, నీలపాల వెంకన్న ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. వారికి పార్టీ సభ్యత్వం ఉండటంతో రూ 5 లక్షల ప్రమాద బీమా చెక్కులను శనివారం వారి నివాసాల వద్ద కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందించారు. ఈ మేరకు మృతుల కుటుంబ సభ్యులు తెదేపాకు కృతజ్ఞతలు తెలియజేశారు. మాజీ సర్పంచి అట్లూరి రమేష్, తెదేపా మండల కన్వీనర్ కూనపురెడ్డి వీరబాబు, డీసీ ఛైర్మన్ బొర్రా కాశీ, నీటి సంఘం అధ్యక్షుడు కంఠమనేని మురళి, నజీర్, రత్నం, తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలను దరి చేరనీయొద్దు

మాట్లాడుతున్న న్యాయమూర్తి భాస్కర్ రావు

బంటుమిల్లి, న్యూస్‌టుడే : గంజాయి, డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని వాటిని వినియోగించినా, సరఫరా చేసినా బంగారం లాంటి భవిష్యత్తు కోల్పోవడంతో పాటు జైలు పాలవుతారని బంటుమిల్లి జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి, మండల న్యాయ సేవాధికార కమిటీ ఛైర్మన్ ఎం. భాస్కర్ రావు అన్నారు. శనివారం స్థానిక వాగ్దేవి జూనియర్ కళాశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. విద్యార్థులకు పలు చట్టాలపై అవగాహన కల్పించడంతో పాటు యాసిడ్ ఎటాక్, బాల్య వివాహాల వల్ల కలిగే దుష్పలితాలు తదితర వాటి గురించి వివరించారు. న్యాయవాది యాళ్ల సోమశేఖర్, పాల్గొన్నారు.

నేత్ర విభాగంలో ఆధునిక వసతులు

మాట్లాడుతున్న భానుమూర్తి వేదికపై వైద్యాధికారులు

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: మచిలీపట్నం సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలోని నేత్ర విభాగంలో ఆధునిక వసతులు కల్పిస్తున్నందున అందరూ వినియోగించుకోవాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి పీఎల్ దయాకర్ అన్నారు. ఆసుపత్రి ప్రాంగణంలో శనివారం నిర్వహించిన నేత్ర దాన పక్షోత్సవాల్లో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయనతో పాటు ఆసుపత్రి సూపరింటెండెంట్ లీలాప్రసాద్, వైద్యకళాశాల ప్రిన్సిపల్ రేణుక, డీసీహెచ్ఎస్ శేషుకుమార్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. నేత్ర దానం చేసేందుకు ముందుకు రావాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఆసుపత్రిలో ఇప్పటికే పలు వసతులు కల్పించామని.. మరిన్ని అందుబాటులోకి రానున్నాయన్నారు. జిల్లా అంధత్వ నివారణ అధికారి జి.భానుమూర్తి, నేత్ర వైద్యవిద్య విభాగాధిపతి మురళీకృష్ణ తమ విభాగాల పరంగా చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. నేత్రదానం చేసిన వారి కుటుంబసభ్యులను సత్కరించారు. వివిధ విభాగాల అధికారులు భరత్‌సింగ్ నాయక్, అమృత, కిరణ్‌కుమార్ తదితరులతో పాటు నర్సింగ్‌కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

మురుగు సమస్యకు మోక్షం

స్థానిక బంగ్లా స్కూలు ఎదురు రోడ్డులో డ్రెయిన్ పైపులు పగిలి మురుగు రోడ్డు మీదకు వస్తున్న సమస్యను మురుగులో అడుగేయాల్సిందే శీర్షికన ఈ నెల 25న ఈనాడు వెలుగులోకి తీసుకొచ్చింది. స్పందించిన మున్సిపల్ అధికారులు పైపునకు మరమ్మతులు చేపట్టి సమస్య పరిష్కరించారు. పైపును మార్చేందుకు త్వరలో చర్యలు తీసుకుంటామని మున్సిపల్ ఏఈ కాగిత రామాంజనేయులు చెప్పారు. సమస్య పరిష్కారం పట్ల స్థానికులు హర్షం వ్యక్తంచేశారు. **-న్యూస్‌టుడే, పెడన**

మత్తు రహిత సమాజంపై అవగాహన

గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే: స్థానిక ఎస్ఆర్‌జీఈసీలో ప్రథమ సంవత్సరం విద్యార్థులకు నిర్వహిస్తున్న దీక్షారంభ్ కార్యక్రమంలో భాగంగా శనివారం మాదకద్రవ్య రహిత సమాజం, లింగ సమానత్వం, మానసిక వికాసం వంటి అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. సైకాలజిస్ట్ కౌన్సెలర్ జాస్తి రాజేశ్వరి, పొట్లూరి వంశీకృష్ణలు మాట్లాడారు. ప్రిన్సిపల్ బి.కరుణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

చదువులో మెరికలు.. ఆటల్లో మెరుపులు

క్రీడల్లో రాణిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న బాలికలు

హాకీ పోటీల్లో తలపడుతూ..

మచిలీపట్నం(గొడుగుపేట), గూడూరు, న్యూస్‌టుడే

వారంతా ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద కుటుంబాలకు చెందిన పిల్లలే.. అయినా పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని నిరూపిస్తూ క్రీడలపై ఆకాంక్షతో వివిధ విభాగాల్లో పోటీ పడుతూ తమ ప్రత్యేకతను చాటుతున్నారు. స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్, అసోసియేషన్‌లు నిర్వహించిన పోటీలతోపాటు ఇటీవల ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన అమరావతి ఛాంపియన్‌షిప్ పోటీల్లో కూడా రాష్ట్రస్థాయికి అర్హత సాధించి అందరి మన్ననలు అందుకుంటున్నారు. పలువురి బాలికల విజయాలను తెలుసుకుందాం..

హాకీ అంటే ఇష్టం

చోరంపూడి జడ్పీహెచ్ఎస్‌లో 10వ తరగతి చదువుతున్నా.. ఇటీవల నిర్వహించిన అమరావతి ఛాంపియన్‌షిప్ పోటీల్లో రాష్ట్రస్థాయికి అర్హత సాధించడం ఎంతో ఆనందంగా ఉంది. హాకీ అంటే నాకు చిన్నప్పటి నుంచి ఇష్టం ఆకాంక్షను గుర్తించి ఉపాధ్యాయులు పాఠశాల స్థాయిలో సాధన చేయించారు. తొలి పోటీల్లోనే రాష్ట్రస్థాయి వరకు వెళ్లాను. చదువుతోపాటు క్రీడల సాధనకు కూడా ప్రతి రోజూ కొంత సమయాన్ని కేటాయిస్తాను. జాతీయస్థాయిలో కూడా రాణించాలన్న లక్ష్యంతో సాధన చేస్తున్నాను.

- మైలు సునీత, చోరంపూడి, బంటుమిల్లి మండలం

మంచి ఉద్యోగం సాధిస్తా

నేను హిందూ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నా.. నాకు హాకీ, స్విమ్మింగ్‌లోనూ ప్రావీణ్యం ఉంది. హాకీ క్రీడలో అసోసియేషన్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నా. ఇటీవల నిర్వహించిన అమరావతి ఛాంపియన్‌షిప్ పోటీల్లో, గతేడాది స్విమ్మింగ్ పోటీల్లో రాష్ట్రస్థాయికి అర్హత సాధించారు. ఎన్‌సీసీ శిక్షణ కూడా తీసుకుంటున్నా. క్రీడా కోటాలో మంచి ఉద్యోగం సాధిస్తా. **- ఎం.చేతనశ్రీ, మచిలీపట్నం**

ఉపాధ్యాయుల ప్రోత్సాహం

నాకు కబడ్డీలో ఉన్న ప్రతిభను గుర్తించి ఉపాధ్యాయులు ప్రోత్సహిస్తున్నారు. నాలాంటి వారితో బృందం ఏర్పాటు చేసి ప్రతి రోజూసాధన చేయిస్తూ.. అన్ని విధాలుగా సహకరించి పోటీలకు కూడా తీసుకెళ్తుంటారు. స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో వివిధ దశలు దాటి జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించా. పదవతరగతి చదువుతున్న నేను జాతీయస్థాయిలో మరింత ఉన్నతంగా ఎదగాలన్న లక్ష్యంతో సాధన చేస్తున్నాను.. **- బి.హర్షిత, మల్లవోలు, గూడూరు మండలం**

ధర వరలు

టమాట 25, వంగ 24, బెండ 14, పచ్చిమిర్చి 26, కాకర 26, క్యాబేజీ 24, క్యారెట్ 40, దొండ 24 బంగాళదుంప 24, ఉల్లిపాయలు 48 గోరుచిక్కుడు 20 దోస 16, సొర 10,08 అరటికాయ 7,8, చిక్కుళ్లు 34 బీర 24, చామదుంప 34, మునగ 06/05, కంద 34, బీట్‌రూట్ 40,కీరదోస 45, బీన్స్ 90, క్యాప్సికం 50, అలసందలు 30, చిలకడదుంప 46, కొత్తిమీర 22,11, పుదీనా 15/05 ఆదివారం ఉదయం 7 గంటల వరకు ఈ ధరలు వర్తిస్తాయి. ఫిర్యాదులుంటే ఎస్టేట్ అధికారి బలిచక్రవర్తి, ఫోన్ 9182361295లో ఏవైనా సమస్యలు ఉంటే సంప్రదించవచ్చు. **మచిలీపట్నం(గొడుగుపేట),న్యూస్‌టుడే**

సినిమాలు

రేవతి: విశ్వనాథ్ అండ్‌సన్స్
సిరికృష్ణ: టాక్సిక్
సిరివెంకట్: ఇరుముడి

సాధిక్ ఖాన్‌ను కఠినంగా శిక్షించండి

కృత్తివెన్ను,న్యూస్‌టుడే: కాకినాడలో ముగ్గురు చనిపోవడానికి, ఒక మైనర్ అనాథగా మిగిలిపోవడానికి కారణమైన సాధిక్ ఖాన్‌ను కఠినంగా శిక్షించాలని విశ్వహిందూ పరిషత్ సభ్యులు శనివారం కృత్తివెన్ను సీఐ కె.నాగేంద్రప్రసాద్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ప్రచార సహప్రముఖ్ బస్వాని నీలాజలం, ధర్మప్రచార విభాగ పరియోజన ప్రముఖ అరవ నాగేశ్వరరావు, జన్యావుల రూప్సీ, తమ్ము శ్రీను, తోట వెంకట రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛమైన తాగునీరు అందించాలని వినతి

బంటుమిల్లి, న్యూస్‌టుడే: కుళాయిల ద్వారా మట్టి నీరు సరఫరా అవుతుందని స్వచ్ఛమైన తాగు నీరు అందించాలని కోరుతూ పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ వద్ద బంటుమిల్లి ప్రజానీకం మొర పెట్టుకొన్నారు. శనివారం బంటుమిల్లిలో జరిగిన ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే ప్రజల నుంచి అర్జీలు స్వీకరించడంతో పాటు సమస్యలను తెలుసుకొన్నారు. ఆయా శాఖల అధికారులతో చరవాణిలో మాట్లాడి త్వరితగతిన వాటిని పరిష్కరించాలని సూచించారు. బంటుమిల్లిలో డ్రైనేజీ నిర్మించాలని, మల్లపరాజుగూడెంలో మలుపు వద్ద విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, సాగు నీరు అందించి వరి పొలాలను కాపాడాలని, తదితర సమస్యలపై అర్జీలు ఇచ్చారు.

శాలివాహన సంఘ జిల్లా అధ్యక్షుడి నియామకం

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షుడిగా బందరు మండలం చిన్నాపురం గ్రామానికి చెందిన మెరుగుమాల రామకృష్ణ నియమితులయ్యారు. విజయవాడలో నిర్వహించిన సమావేశంలో సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెజవాడ ఆదిశేషయ్య చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. తనతోపాటు బందరు, పెడన మండలాలకు చెందిన శ్రీకాకుళపు రాజేశ్వరరావు జిల్లా గౌరవ అధ్యక్షుడిగా, కోడూరు వాసు వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, ఏ గణేష్ ఉపాధ్యక్షుడిగా జిల్లా కార్యవర్గంలో చోటు దక్కించుకున్నారని రామకృష్ణ తెలిపారు. సభ్యులందరి సహకారంతో కుమ్మరి సామాజిక వర్గీయుల సమస్యల పరిష్కారంతో పాటు సంఘ అభివృద్ధికి కృషిచేస్తానన్నారు.

ఓటర్ల నమోదుకు ప్రత్యేక డ్రైవ్

నడుపూరులో పోలింగు కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్

పెడన, న్యూస్‌టుడే: సర్‌లో భాగంగా నియోజకవర్గంలోని 219 పోలింగ్ కేంద్రాల్లో శనివారం ఓటర్ల నమోదు ప్రత్యేక డ్రైవ్ చేపట్టగా, ఆదివారం కూడా కొనసాగనుంది. పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు అందుబాటులో ఉన్న బీఎల్వోలు అర్హత ఉన్న యువత నుంచి కొత్తగా ఓటు నమోదుకు దరఖాస్తు(ఫారం-6)లు స్వీకరించారు. అలాగే ఓటు హక్కు రద్దు(ఫారం-7), సవరణలు(ఫారం-8)కు కూడా దరఖాస్తులు అందాయని ఎన్నికల సెల్ డిప్యూటీ తహసీల్దార్ పీవీ నరసింహారావు చెప్పారు. ఈ ఏడాది జులై 1 నాటికి 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు ఓటు హక్కుకు దరఖాస్తు చేయవచ్చన్నారు. జులై 1 నాటికి 17-18 ఏళ్ల మధ్య వయసు ఉన్న వారు దరఖాస్తు చేయవచ్చన్నారు. తహసీల్దార్ వహీదా రెహ్మాన్ మండలంలో పోలింగు కేంద్రాలను పరిశీలించారు.

ప్రభుత్వ విద్యాసంస్థల్ని పటిష్ఠం చేద్దాం

సూచనలిస్తున్న ఎంఈవో సలోమి

పెడన, న్యూస్‌టుడే: విద్యారంగంలో ప్రభుత్వం ప్రవేశపెడుతోన్న సంస్కరణల్ని పటిష్ఠంగా అమలు చేస్తూ ప్రభుత్వ బడుల్ని ఆదర్శంగా నిలపాలని ఎంఈవో-1 నక్కా సలోమి అన్నారు. పెడనలో శుక్రవారం నిర్వహించిన ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశానికి స్థానిక బీజీకే హైస్కూల్లో ఆమె హాజరై ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. 5, 7, 9 విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించేందుకు శుక్రవారం నిర్వహించిన శ్లాష్ పరీక్షలో విద్యార్థుల ప్రతిభ ఆధారంగా గ్రేడ్‌లు ఇస్తామని చెప్పారు. దీని ఆధారంగా విద్యారంగంలో చేపట్టాల్సిన మరిన్ని సంస్కరణలపై అధ్యయనం జరుగుతుందన్నారు. కాంప్లెక్స్ సమావేశంలో బోధనలో మరింతగా రాణించేందుకు ఉపాధ్యాయుల మధ్య చర్చ జరగాలన్నారు. ఇటీవల జరిగిన ఎఫ్ఎ-1 పరీక్షల్లో విద్యార్థులు సాధించిన మార్కుల ఆధారంగా మరింతగా తీర్చిదిద్దాలన్నారు. ప్రత్యేక అవసరాలు గల బాలల కోసం ప్రభుత్వం ప్రశస్త యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చి దీన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. నందమూరు జడ్పీ హైస్కూల్లో జరిగిన హిందీ, ఇంగ్లిష్ సబ్జెక్ట్ కాంప్లెక్స్‌లో ఎంఈవో-2 వైవీ హరినాథ్ పాల్గొని ఉపాధ్యాయులకు సూచనలిచ్చారు.

బస్సులు పునరుద్ధరించాలి

వినతిపత్రం అందిస్తున్న నాయకులు

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే: మచిలీపట్నం నుంచి కాకినాడ, అమలాపురం బస్సు సర్వీసులను పునరుద్ధరించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు శేకుబోయిన సుబ్రహ్మణ్యం కోరారు. శనివారం ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావును కలిసి వినతిపత్రం అందించారు. గతంలో ఉండే సర్వీసులను వివిధ కారణాలతో ఆపేయడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని.. సమస్యను గుర్తించి పరిష్కరించాలని కోరారు. ఇందుకు కొనకళ్ల సానుకూలంగా స్పందించారన్నారు. నాయకులు జోగి శివ, నరిశెట్టి రత్తయ్య, నిక్కు రాధాకృష్ణ, మోకా నాగరాజు, కొండేటి మోహన్ పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థికి అర్థమయ్యేలా బోధించండి

వాలంటీర్లతో మాట్లాడుతున్న డీఈవో

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి అభ్యసన పురోగతిని నిరంతరం గమనిస్తూ అవసరమైన శిక్షణ అందించాలని డీఈవో యూవీ సుబ్బారావు అన్నారు. శనివారం ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు శిక్షణ అందించేందుకు నియమించిన వాలంటీర్లను కలిసి వివిధ అంశాలను సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. . విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా బోధించాలన్నారు. అనంతరం కాలేఖాన్‌పేట నగరపాలకసంస్థ ఉన్నతపాఠశాలలో నిర్వహించిన సముదాయ సమావేశంలో పాల్గొని ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఎంఈవో దుర్గాప్రసాదు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కృష్ణా వర్సిటీ సందర్శన

ఎన్‌సీసీ క్యాడెట్లను ఉద్దేశించి మాట్లాడుతున్న ప్రతినిధులు

మచిలీపట్నం (కోనేరుసెంటరు), న్యూస్‌టుడే: కృష్ణా విశ్వవిద్యాలయాన్ని శనివారం ఏపీ, తెలంగాణ ఎన్‌సీసీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ నార్సింగ్ శైలాని సందర్శించారు. క్యాడెట్‌లను కలిసి ఎన్‌సీసీ లక్ష్యాలను వివరిస్తూ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఉపకులపతి రాంజీ మాట్లాడుతూ.. యువతను ప్రేరేపించే క్రమంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో డిప్యూటీ డైరెక్టర్ జనరల్ విస్తృతంగా పర్యటిస్తున్నారన్నారు. ఆయన నేరుగా నిర్వహిస్తున్న సమావేశాలు, శిక్షణ శిబిరాలు యువతకు మార్గనిర్దేశకంగా నిలుస్తుండడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కాకినాడ బెటాలియన్ గ్రూప్ కమాండర్ కల్నల్ రితిన్‌మోహన్ అగర్వాల్, 16 ఏపీ కమాండర్ కల్నల్ చందన్‌ఠాకూర్, అనిల్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

చరిత్రను మరువకూడదు

మాట్లాడుతున్న విజయసారథి, వేదికపై పెద్దిరాజు తదితరులు

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: శతాబ్దాల పరాయిపాలన మన మేధస్సుపై మోపిన బానిసత్వపు భావజాలాన్ని, మన మూలాలను విస్మరించిన తీరును భావదాస్య మూలాలు పుస్తకంలో రచయిత సారంగపాణి సమగ్రంగా వివరించారని పలువురు వక్తలు పేర్కొన్నారు. నెలనెలా వెన్నెల కార్యక్రమంలో భాగంగా శనివారం నగరంలోని మహతి కళావేదికలో డా.బొమ్మరాజు సారంగపాణి రచించిన భావదాస్య మూలాలు గ్రంథ సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రచయిత, విశ్లేషకులు వడ్డి విజయసారథి, ఆర్టీసీ డిప్యూటీ చీఫ్ మేనేజర్ టి.పెద్దిరాజు, విన్నర్స్ ఇన్ఫోసర్వీసెస్ ఎండీ జొన్నలగడ్డ లక్ష్మీకాంత్‌లు పాల్గొని ప్రసంగించారు. మన ఆలోచనలను కమ్మేసిన వలసవాద సంకెళ్లను ఛేదించి జాతి ఆత్మగౌరవాన్ని తట్టిలేపేలా సారంగపాణి అద్భుత రచన చేశారన్నారు. తొలుత తెలుగు భాషాదినోత్సవం సందర్భంగా గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. రచయిత సారంగపాణి మాట్లాడుతూ.. చరిత్రను చదువుకునే పద్ధతి మార్చుకోవాలి కానీ చరిత్రను మరువకూడదన్నారు. చరిత్రను విశ్లేషించుకుని జ్ఞానాన్ని భవిష్యత్తుకు ఉపయోగించుకోవాలన్నారు. వివిధ సంస్థల ప్రతినిధులు సవరం వెంకటేశ్వరరావు, అప్పినేడి పోతురాజు, కాపవరపు చంద్రశేఖర్, యర్రపోతు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే: నగరంలోని పలు దేవాలయాల్లో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

లక్షతులసీపూజలు అందుకున్న వేంకటేశ్వరస్వామి

బచ్చుపేట వేంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి లక్షతులసి పూజ నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దర్శించుకున్నారు. నగరంలోని రామలింగేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలోని రాఘవేంద్రస్వామి గుడిలో నిర్వహిస్తున్న ఆరాధనోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రాఘవేంద్రస్వామి, ఆంజనేయస్వామిలను ప్రత్యేకంగా అలంకరించారు.

ప్రత్యేక అలంకరణలో రాఘవేంద్రస్వామి

పూజలు అందుకున్న ఆంజనేయుడు

బైండోవర్ ఉల్లంఘించిన వ్యక్తికి రిమాండ్

నాగాయలంక: నాలి గ్రామస్థుడు నాయుడు నాగబసవయ్యకు గతంలో నేర చరిత్ర ఉండడంతో ఎస్సై కె.రాజేష్ ఈ నెల 8వ తేదీన నాగాయలంక ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ సీహెచ్ వీరాంజనేయ ప్రసాద్ ముందు అతడిని హాజరు పరిచారు. ఆరు నెలలపాటు మంచి ప్రవర్తనతో ఉండాలని రూ. 2 లక్షలు బాండ్‌పై బైండోవర్ చేశారు. అయితే బాండ్ నింబంధనలను ఉల్లంఘించి ఈ నెల 26వ తేదీన మరోసారి నేరానికి పాల్పడినందున ఎస్సై కేసు నమోదు చేశారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని శనివారం నాగాయలంక తహసీల్దారు సీహెచ్ వీరాంజనేయ ప్రసాద్ ఎదుట హాజరు పరచగా 6 నెలల వరకు నెల్లూరు సెంట్రల్ జైలుకు రిమాండ్ విధించారని ఎస్సై తెలిపారు.

మహిళ ఆత్మహత్యాయత్నం

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: ఓ వ్యక్తి తరచూ మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని మహిళ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన గన్నవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం మేరకు.. వీఎన్‌పురానికి చెందిన ఓ మహిళ కూరగాయల దుకాణం నడుపుతున్నారు. ఓ వ్యక్తి అసభ్యంగా ప్రవర్తించాడు. ఈ క్రమంలో వాగ్వాదం చోటుచేసుకుంది. వినియోగదారుల సౌకర్యార్థం రైతుబజారు అధికారులు దుకాణాన్ని నిలిపివేశారు. దీంతో మనస్తాపానికి గురైన మహిళ పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. చికిత్సకు సమీప ఆసుపత్రికి తరలించగా ప్రస్తుతం ఆమె పరిస్థితి నిలకడగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

గొలుసు మాయంపై ఫిర్యాదు

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: గన్నవరం రాయ్‌నగర్‌లోని ఓ ప్రైవేట్ వసతిగృహంలో బంగారు గొలుసు కనిపించడం లేదని ఓ యువతి పోలీసులకు శనివారం ఫిర్యాదు చేసింది. హాస్టల్‌లో ఈనెల 9న బాధితురాలి బంగారు గొలుసు తెగిపోవడంతో భద్రపరచమని తోటి యువతికి ఇచ్చింది. తిరిగి ఇవ్వమని బాధితురాలు అడగడంతో అది కనిపించలేదు. బాధితురాలు ఉండే గదిలోని ఆరుగురిని ఆరా తీసిన పోలీసులు చోరీ జరిగినట్లు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు.

భర్తపై భార్య దాడి.. కేసు నమోదు

పెనమలూరు, న్యూస్‌టుడే: గంగూరు చేపలకుండీల వద్ద నివసించే గజ్జలకొండ ప్రసాద్, దేవి దంపతులు. వారు అపార్ట్‌మెంట్‌లో వాచ్‌మెన్‌లుగా పని చేస్తుంటారు. ప్రసాద్ మద్యానికి బానిసై భార్యను వేధింపులకు గురి చేస్తున్నాడు. శుక్రవారం రాత్రి దంపతుల మధ్య గొడవ జరిగింది. దీంతో విసిగిపోయిన దేవి భర్తపై చాకుతో దాడి చేసింది. ఈ మేరకు భర్త శనివారం పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేశారు.

డ్రెయిన్ కాదు.. మున్సిపల్ రోడ్డు

స్థానిక ఆర్టీసీ బస్ స్టేషన్ వెనుక రోడ్డు మధ్యలో ధ్వంసమైంది. అరుణా స్టూడియో నుంచి గోతిలో మిల్లు సెంటర్ వరకు మున్సిపల్ నిధులతో పదేళ్ల క్రితం ఈ రోడ్డు నిర్మించారు. ఆ తర్వాత నిర్వహణ లేకపోవటంతో బస్ స్టేషన్ వెనుక రోడ్డు మధ్యలో పూర్తిగా కుంగింది. ఫలితంగా డ్రెయిన్ బయటకొచ్చి ప్రమాదకరంగా మారింది. రాత్రి వేళ బైక్‌లపై ప్రయాణం ప్రమాదంగా మారింది. అధికారులు వెంటనే మరమ్మతులు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. **-న్యూస్‌టుడే, పెడన**

ఘనంగా క్రీడా, తెలుగుభాషా దినోత్సవాలు

న్యూస్‌టుడే బృందం: క్రీడా, తెలుగు భాషా దినోత్సవాలను బందరు, పెడన నియోజక వర్గాల్లో ఘనంగా నిర్వహించారు. తెలుగు భాషా పితామహుడు గిడుగు రామమూర్తి, హాకీ క్రీడా ప్రపంచంలో మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి సేవలు కొనియాడారు.

నివాళులర్పిస్తున్న కృష్ణావర్సిటీ ఉపకులపతి రాంజీ, సిబ్బంది

తెలుగుతల్లి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ప్రతినిధులు

బాలికల నృత్యం..

సంగముడి పాఠశాలలో ఉపాధ్యాయుడు కొప్పినీడి సూర్యప్రకాష్‌కు సత్కారం

లక్ష్మీపురం పల్లెపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో..

పెడన: విజేతలకు జ్ఞాపికలు అందజేస్తూ..

బంటుమిల్లి సెయింట్ జాన్స్ హైస్కూల్‌లో..

బంటుమిల్లిలో...

కొమ్మారెడ్డి హైస్కూల్‌లో...

సంప్రదాయ వస్త్రధారణలో ఉపాధ్యాయులు, విద్యార్థులు

గూడూరు: మల్లవోలు జడ్పీ ఉన్నతపాఠశాలలో బహుమతులు అందజేస్తున్న హెచ్ఎం, ఉపాధ్యాయులు

గూడూరు జడ్పీఉన్నత పాఠశాలలో..

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

(c) eenadu

పెనమలూరు

• పెనమలూరు • గన్నవరం

అర్హులందరికీ ఓటు హక్కు

ఉంగుటూరు, న్యూస్‌టుడే: అర్హులైన అందరికీ ఓటు హక్కు కల్పిస్తున్నామని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తహసీల్దార్ జె.విమలకుమారి తెలిపారు. సర్ ప్రక్రియలో దొర్లిన పొరబాట్లతో ఉంగుటూరులో ఓటు హక్కు కోల్పోయిన 530 మంది నుంచి శనివారం స్థానిక గ్రామ సచివాలయంలో దరఖాస్తులు స్వీకరించారు. ఆమె మాట్లాడుతూ సర్ సర్వేలో తలెత్తిన తప్పులను సరిచేయడానికి ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఈ అవకాశాన్ని ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఆర్ఐ ప్రసన్నలక్ష్మి, వీఆర్వో రామారావు, బీఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల భూములపై సర్వే

ఖాళీ భూములను చరవాణిలో చిత్రీకరిస్తున్న అధికారిణి దుర్గాభవానీ

ఉంగుటూరు, న్యూస్‌టుడే: బడుగు, బలహీన వర్గాలు, ఒంటరి మహిళల ఉపాధి కోసం నాలుగు దశాబ్దాల క్రితం ఇచ్చిన భూములు, లబ్ధిదారుల స్థితిగతులపై ప్రభుత్వం సర్వే చేపట్టింది. తేలప్రోలులో ముందడుగు కాలనీ, మహిళా పునరావాస కేంద్రాన్ని జిల్లా అర్బన్ ప్లానింగ్ అధికారిణి దుర్గాభవానీ శనివారం క్షేత్రస్థాయిలో పర్యటించి, లబ్ధిదారుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గన్నవరం మండలం ముస్తాబాద్‌లో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఏర్పాటు చేసిన వ్యాపార భవన సముదాయాన్ని పరిశీలించారు. లబ్ధిదారుల సమస్యలు, సలహాలు, సూచనల నివేదిక రూపొందించి ప్రభుత్వానికి పంపనున్నట్లు ఆమె తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ ఏవో జయరాజు తదితరులున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
కానూరు : 80085 74647 హనుమాన్‌జంక్షన్, 98486 27585

స్పందన: ★ పెదపులిపాక ఎస్సీ, బీసీకాలనీలతో పాటు ప్రధాన గ్రామంలో దోమల తీవ్రత ఉందని గ్రామస్థులు శుక్రవారం మేమున్నాం మీకు తోడుగా ద్వారా కార్యదర్శి వెంకటరత్నంకు ఫిర్యాదు చేశారు. స్పందించిన ఆయన ఆయా ప్రాంతాల్లో దోమల నివారణ ద్రావకాన్ని పిచికారీ చేయించారు. ★ పెదపులిపాక వంతెన నుంచి యనమలకుదురు సరిహద్దు వరకూ కరకట్ట అంచుల్లో ఇసుక కుప్పలు పేరుకు పోయాయని ప్రయాణికులు మేమున్నాం మీకు తోడుగాకు ఫిర్యాదు చేశారు. సమస్యను కార్యదర్శికి వివరించగా ఇసుక కుప్పలు తీయించారు. ★ పెదపులిపాక ఎన్టీఆర్, ఏఎన్ఆర్‌కాలనీల్లోని పలు చోట్ల వీధి దీపాలు పని చేయడం లేదని ఆయా కాలనీ వాసులు మేమున్నాం మీకు తోడుగాకు తెలుపారు. ఈ సమస్యను కార్యదర్శికి ఫిర్యాదు చేయగా ఆయా ప్రాంతాల్లో ఏడు కొత్త దీపాలను ఏర్పాటు చేయించారు. ★ గంగూరు ఈఎస్ఐ కట్ట, అంబేద్కర్‌నగర్ ప్రాంతాల్లో నాలుగుచోట్ల వీధి దీపాలు వెలగడం లేదని స్థానికులు మేమున్నాం మీకు తోడుగా ద్వారా కార్యదర్శి ప్రకాష్‌నాథ్‌కు తెలుపగా స్పందించిన ఆయన దీపాలకు మరమ్మతులు చేయించారు.

– న్యూస్‌టుడే, పెనమలూరు

ధరలు తగ్గించాలని ఆందోళన

నున్న, న్యూస్‌టుడే: నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడంతో సామాన్య, మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వక్తలు ఆవేదన వ్యక్తం చేశారు. ధరలను నియంత్రించాలని కోరుతూ సీపీఎం నున్న గ్రామ శాఖ ఆధ్వర్యంలో శనివారం సొసైటీ భవనం వద్ద ఆందోళన చేశారు. పీఎన్ఎం జిల్లా అధ్యక్షుడు జీవీ రంగారెడ్డి, పార్టీ మండల కార్యదర్శి ఎం.ఆంజనేయులు మాట్లాడుతూ. ధరలను తక్షణమే తగ్గించి ప్రజలపై భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు ఎ.వెంకటేశ్వరరావు, చిన వెంకటరెడ్డి పాల్గొన్నారు.

శుభ్రత తోడుంటే.. ఆరోగ్యం మీ వెంటే..

ఉయ్యూరు, న్యూస్‌టుడే

డాక్టర్ గోపిచంద్ యూపీహెచ్‌సీ వైద్యాధికారి

ఉయ్యూరు పట్టణ పరిధిలో ప్రబలిన డయేరియా నివారణ చర్యలు తీసుకోవడంలో అప్రమత్తతతో వ్యవహరించామని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గోపిచంద్ తెలిపారు. ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు.

నివారణ చర్యలు

పట్టణంలో ప్రబలిన డయేరియా నివారణలో వైద్య ఆరోగ్య శాఖ నిరంతరం సేవలందిస్తోంది. కాపుల రామాలయం, ఎస్సీవాడల్లో వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి అవసరమైన వారికి అక్కడే ఓఆర్ఎస్, ఇతర మందులు సరఫరా చేస్తున్నాం. చికిత్స కోసం వెళ్లిన వారందరు తగిన వైద్యసహాయంతో క్షేమంగా ఇళ్లకు వెళ్లారు. జిల్లాస్థాయి ఉన్నతాధికారుల బృందాలు నిత్యం పరిస్థితిని పర్యవేక్షిస్తూ తగిన సూచనలు, సలహాలు అందిస్తున్నాయి.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

కాచి చల్లార్చిన నీటినే తాగాలి. వంటకు, పళ్లు తోముకోవడానికి ఆ నీటిని రెండు నిమిషాలు మరగించాలి. తాజా ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలి. వీధి వంటకాలు, నిల్వ ఉంచిన ఆహారం లేదా పచ్చి మాంసాన్ని తినకూడదు. పైపుల ద్వారా వచ్చే మంచినీటిని పరిశీలించుకొని తాగాలి. మురికిగా వచ్చినా, మురుగు వాసన వచ్చినా సంబంధిత శాఖకు సమాచారం ఇవ్వాలి.

ఓ.ఆర్.ఎస్.వినియోగం

విరోచనాలు ప్రారంభమైన వెంటనే ముందస్తుగా ఓ.ఆర్.ఎస్ లవణాల ద్రావణాన్ని లేదా ఇంట్లోనే తయారు చేసిన ద్రావణాన్ని(మంచినీటిలో చిటికెడు ఉప్పు, చెంచా చక్కెర కలిపిన) ఇవ్వాలి. శరీరంలో నీటి శాతం తగ్గిపోకుండా వెంటనే వైద్యశాలకు వెళ్లాలి. ఆరోగ్య సిబ్బంది అందించే క్లోరిన్ మాత్రల్ని కుండల్లో, బిందెల్లో వేసి ఆ నీటిని వాడాలి.

వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో..

పట్టణంలో ఆగస్టు 18 నుంచి డయేరియా రోగులున్న 5, 7, 9 వార్డుల్లో ప్రతి ఇంటిని రోజుకు రెండుసార్లు సర్వే చేశాం. డయేరియా రోగులను వెంటనే గుర్తించి తగిన వైద్య సదుపాయం అందించాం. ముగ్గురు వైద్యాధికారులతో పాటు 37 మంది ఆశా కార్యకర్తలు, 10 మంది ఏఎన్ఎంలు, 6గురు ఎంఎల్‌హెచ్‌పీలు, 8 మంది సూపర్‌వైజర్లు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. రెండు వైద్యశిబిరాల్ని నిర్వహించి సత్వర చర్యలు చేపడుతున్నాం.

తెదేపా కేంద్ర కార్యాలయంలో రహదారి మూసేశారని ఫిర్యాదు

ఈనాడు, అమరావతి: మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో బాధితుల నుంచి మంత్రి పయ్యావుల కేశవ్, వ్యవసాయ మిషన్ వైస్ ఛైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి వినతులు, ఫిర్యాదులు శనివారం స్వీకరించారు. 30 ఏళ్లుగా రాకపోకలకు వినియోగిస్తున్న దారిని పూర్తిగా మూసేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కృష్ణా జిల్లా గన్నవరానికి చెందిన సామ్రాజ్యం కోరారు.

విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకోవాలి

కేవీఎస్‌జీ మురళీకృష్ణను సన్మానిస్తున్న ప్రిన్సిపల్ శివాజీబాబు తదితరులు

కానూరు, న్యూస్‌టుడే : సాంకేతిక విద్యార్థులు కేవలం సాంకేతిక పరిజ్ఞానం సంపాదించుకోవడమే కాకుండా సమస్యలను విశ్లేషించి పరిష్కరించే సామర్థ్యాన్ని అందిపుచ్చుకోవాలని జేఎన్‌టీయూ కాకినాడ మాజీ ఉపకులపతి కేవీఎస్‌జీ మురళీకృష్ణ అన్నారు. శనివారం పీవీపీ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు లైఫ్ స్కిల్స్‌పై జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. విద్యార్థులు సృజనాత్మకతను ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కొండపల్లి శివాజీబాబు, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

డయేరియా పూర్తిగా తగ్గుముఖం

రోగితో మాట్లాడుతున్న తహసీల్దారు తదితరులు

ఉయ్యూరు, న్యూస్‌టుడే: ఉయ్యూరు పట్టణంలో కొన్ని రోజులుగా ప్రబలిన డయేరియా పూర్తిగా తగ్గుముఖం పట్టిందని సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యాధికారి డాక్టర్ మురళి చెప్పారు. గత వారం రోజులుగా పట్టణంలోని పలు ప్రాంతాలకు చెందిన 40 మంది డయేరియాతో సీహెచ్‌సీలో చికిత్స పొందారని.. అందులో రెండు కేసుల్ని మెరుగైన వైద్యం కోసం విజయవాడ ఉన్నత వైద్యశాలకు తరలించామన్నారు. మిలిగిన 38 మంది పూర్తి ఆరోగ్యంతో వైద్యశాల నుంచి డిశ్చార్జి చేశామని చెప్పారు. శనివారం వైద్యశాల నుంచి వారిని తహసీల్దారు సురేష్‌కుమార్, పురపాలక సంఘం కమిషనర్ సుభాష్ చంద్రబోసు, సీహెచ్‌సీ సూపరింటెండెంట్ డాక్టర్ మురళి, ఇతర వైద్యాధికారులు మాట్లాడారు.

కూటమి హయాంలోనే అభివృద్ధి

పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ వైవీబీ

ఉయ్యూరు, న్యూస్‌టుడే: ఉయ్యూరు పురపాలక సంఘంలో అభివృద్ధి ఆగదని అందుకు అవసరమైన నిధులు సమృద్ధిగా ఉన్నాయని పట్టణాభివృద్ధే లక్ష్యంగా ఉన్నామని ఎమ్మెల్యే బోడే ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్ అన్నారు. ఉయ్యూరు పట్టణంలోని పలు వార్డుల్లో శనివారం రూ.1.26 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను వారు ప్రారంభించారు. ఎమ్మెల్యే బోడే మాట్లాడుతూ.. రోడ్లు, డ్రైనేజీలు, పైప్‌లైన్ల పనులు పూర్తి చేస్తున్నామన్నారు. మొదటి విడతగా హ్యామ్ పథకం కింద రూ.10 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని చెప్పారు. త్వరలో టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామన్నారు. వైవీబీ మాట్లాడుతూ.. పట్టణంలో అన్ని వార్డులకు సమ ప్రాధాన్య క్రమంలో పనులు జరుగుతాయని చెప్పారు. స్థానిక ఏజీకేనగర్, దుర్గా ఎస్టేట్ వద్ద రహదారుల పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో పురపాలక సంఘం మాజీ ఛైర్మన్లు పూర్ణచంద్రరావు, అబ్దుల్ ఖుద్దూస్, వల్లభనేని సత్యనారాయణ, కమిషనరు సుభాష్ చంద్రబోస్, ఏఈలు రమ్య, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు మెచ్చేలా ప్రభుత్వ పాలన

పోరంకిలో కరపత్రాలు పంచుతున్న నాయకులు

పోరంకి, న్యూస్‌టుడే : ప్రజలకు సంక్షేమం, అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ అన్నారు. శనివారం పోరంకిలో ఇంటింటికీ తెదేపా కార్యక్రమం నిర్వహించి అందరికీ కరపత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గడిచిన 26 నెలల్లో అర్హులైన అందరికీ సూపర్-6 పథకాలు అందిస్తున్నామని చెప్పారు. అనుమోలు ప్రభాకరరావు, గట్టు వాణి, బొప్పన లావణ్య, విగ్నేశ్వర చౌదరి పాల్గొన్నారు.

కాటూరు(ఉయ్యూరుగ్రామీణం), న్యూస్‌టుడే : రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేసి ప్రజలు మెచ్చేలా కూటమి పాలన సాగుతోందని మాజీ ఎమ్మెల్సీ, తెదేపా జాతీయ అధికార ప్రతినిధి వైవీబీ రాజేంద్రప్రసాద్ అన్నారు. ఇంటింటికీ తెదేపా ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆయన శనివారం కాటూరులో పర్యటించారు. ప్రజలకు సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు దండమూడి చౌదరి, గ్రామ అధ్యక్షుడు సజ్జా మధు, నాయకులు వేమూరు శ్రీనివాసరావు, దేవరపల్లి ఫిలిప్ తదితరులు పాల్గొన్నారు.

రూ. 3.12 లక్షల చెక్కుల పంపిణీ

చెక్కులు అందజేస్తున్న తెదేపా నాయకులు

పెనమలూరు, న్యూస్‌టుడే: అనారోగ్య బాధితులు నలుగురికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.3.12 లక్షల చెక్కులను శనివారం లబ్ధిదారులకు తెదేపా నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అనుమోలు ప్రభాకరరావు, కోయ ఆనంద్, పులి విజయ్, పీతా గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానోత్సవం

పురస్కారం స్వీకరిస్తున్న గన్నవరం జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం, పీఈటీ

గన్నవరం గ్రామీణం, ఉంగుటూరు: క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని మచిలీపట్నంలో శనివారం క్రీడా ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానోత్సవం జరిగింది. జిల్లా విద్యాశాఖాధికారి యూవీ సుబ్బారావు పురస్కారాలు అందజేశారు. గన్నవరం బాలికల జడ్పీ ఉన్నత పాఠశాల తృతీయ అవార్డును సొంతం చేసుకుంది. పాఠశాల వ్యాయామోపాధ్యాయురాలు గీత, టాన్యాగిరిలు పురస్కారం అందుకున్నారు. ◆ ఉంగుటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జిల్లాలో నాలుగో స్థానంలో నిలిచింది. ప్రధానోపాధ్యాయిని సీహెచ్ అనిత, వ్యాయామోపాధ్యాయురాలు ఎస్.కాంతి అవార్డు స్వీకరించారు.

మత్తెక్కిన బతుకు.. నేరాలతో చితుకు

న్యూస్‌టుడే, నిడమనూరు రామవరప్పాడు

◆ గత నెలలో రామవరప్పాడుకు చెందిన దుకాణ యజమానికి అతని కుమారుడు గంజాయి తాగుతూ పట్టుబడినట్లు పోలీసులు ఫోన్ చేశారు. రాజమహేంద్రవరం నుంచి గంజాయి తీసుకొచ్చారని తెలిసి ఆ తండ్రి కూలబడిపోయాడు.

◆ ఈ నెల 25న నిర్మల కాన్వెంట్ జంక్షన్ వద్ద యువతి వ్యవహారంలో కొంతమంది యువకుల కలిసి సాయి చంద్ అనే యువకుడిపై దాడి చేసి కారులో ఎక్కించుకెళ్లారు. పాల్గొన్న వారిపై దాడి, కిడ్నాప్ సెక్షన్ల కింద పటమట పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ దాడిలో పాల్గొన్న వారిలో పలువురు విద్యార్థులు ఉన్నారు.

◆ ఈ ఏడాది మార్చి నెలలో బాపులపాడు మండలం వీరవల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థి బోధనేతర సిబ్బందిపై దాడి చేశాడు. చెడు వ్యసనాలకు బానిస అయినందుకు మందలించాడని దాడి చేశారు.

◆ తెలంగాణ రాష్ట్రం నల్గొండ జిల్లా కొండమల్లేపల్లిలో ఇటీవల విద్యార్థులు ప్రిన్సిపల్‌ను హత్యచేశారు. ఆమె ఇంట్లో నగదు కాజేశారు.

◆ కొట్లాటలు, చోరీలు, గంజాయి, మద్యానికి అలవాటుపడి యువత దారి తప్పుతోంది. చదువుల్లో రాణించాల్సిన వయసులో మత్తు పదార్థాల వలలో పడిపోతోంది. చాలా మంది విద్యార్థి దశలో పోలీసు కేసుల్లో ఇరుక్కుని విలువైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు. తల్లిదండ్రులకు తీవ్ర మనోవేదన కలిగిస్తున్నారు. తల్లిదండ్రులకు పోలీసులు ఫోన్ చేసి చెప్పేవరకు కూడా వారికి పిల్లల గురించి తెలియట్లేదు. విద్యార్థుల మధ్య ఘర్షణలు చిన్న విషయంగా మొదలై గ్రూపులుగా ఏర్పడి కొట్టుకునే వరకు వస్తుంది. తర్వాత పరిణామాలు ఎలా ఉంటాయనే అవగాహన లేక స్నేహితులు పిలిచారనే కారణంతో ఘర్షణల్లో పాల్గొంటున్నారు.

ఇవీ కారణాలు

➤ చెడు స్నేహాలు ➤ మత్తు పదార్థాలకు బానిసలు కావడం ➤ సామాజిక మాధ్యమాలను అనుసరించడం ➤ కుటుంబంలో నెలకొంటున్న అశాంతి ➤ తల్లిదండ్రుల పర్యవేక్షణ లేకపోవడం ➤ నైతిక విలువలు పాటించకపోవడం

పిల్లల్లో శారీరక, మానసిక మార్పులు గమనించాలి

తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనలో మార్పులు గమనించాలి. పిల్లల ఎలాంటి వారితో స్నేహం చేస్తున్నారో చూసుకోవాలి. ఆ స్నేహితుల వివరాలు కచ్చితంగా తల్లిదండ్రులు తెలుసుకోవాలి. ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల ప్రవర్తన గురించి తల్లిదండ్రులకు తెలిపి సక్రమ మార్గంలో నడిపించేలా చూడాలి. విద్యాసంస్థలో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాం. గంజాయి, కొట్లాట కేసుల్లో ఇరుక్కుని జీవితాలను నాశనం చేసుకున్న వారిని ఉదాహరణగా చూపిస్తూ అవగాహన కల్పిస్తున్నాం. కేసులు నమోదయితే భవిష్యత్తులో అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. - **పవన్ కిషోర్, పటమట సీఐ**

తేట తెలుగు.. తేనెలొలుకు

ఏజీఎస్‌జీఎస్ కళాశాలలో..

కంకిపాడు : గ్రంథాలయంలో..

పెద ఓగిరాలలో..

తెలుగు భాషా గొప్పదనం గురించి రాబోయే తరాలు మార్చిపోకుండా ప్రజలందరూ తెలుగులోనే మాట్లాడాలని పలువురు వక్తలు సూచించారు. శనివారం తెలుగు భాషా దినోత్సవాన్ని పెనమలూరు, గన్నవరం నియోజకవర్గాల ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, గ్రంథాలయాల్లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందించారు. తెలుగు భాషా ఉద్యమ పితామహుడు గిడుగు వెంకటరామమూర్తి చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో అధికారులు, విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. ◆ చిక్కవరం గ్రామానికి చెందిన ప్రవాసాంధ్రుడు చిట్నేని పూర్ణచంద్రయ్య ఇచ్చిన రూ.లక్ష నగదు పోత్సాహకాన్ని పదో తరగతి పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన గొల్లనపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అందించారు.

సంప్రదాయ దుస్తుల్లో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు

కానూరు నారాయణ ఈ టెక్నో పాఠశాలలో..

హనుమాన్‌జంక్షన్ మానవత కార్యాలయంలో..

విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న పూర్వవిద్యార్థులు, హెచ్‌ఎం జగదీశ్వరరావు

ఆత్కూరు జడ్పీ హైస్కూల్‌లో..

సమస్యలు పరిష్కరించకపోతే పోరాటం

గ్రామస్థులతో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించకుంటే పోరాటాలు తప్పవని రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శనివారం బొమ్ములూరు, కొత్తపల్లి గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా శ్మశాన భూముల ఆక్రమణలు, దశాబ్దాలుగా పేదల ఆధీనంలో ఉన్న సాగు భూములకు పాస్ పుస్తకాలు జారీ చేయకపోవడం వంటి విషయాలను పలువురు ప్రస్తావించారు. సెప్టెంబరు 17 లోగా ఆయా సమస్యలను పరిష్కరించకుంటే ప్రత్యక్ష పోరాటం సాగిద్దామని వెంకటేశ్వర్లు హామీ ఇచ్చారు. నాయకులు అబ్దుల్ బారి, జుజ్జువరపు ఏసుపాదం, కోరం ప్రభాకర్ తదితరులున్నారు.

ఐద్వా కృష్ణాజిల్లా మహాసభలను విజయవంతం చేయండి

యనమలకుదురు, న్యూస్‌టుడే : సెప్టెంబరు 7న యనమలకుదురులో జరిగే ఐద్వా కృష్ణా జిల్లా 3వ మహాసభలను విజయవంతం చేయాలని ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి పాతలక్ష్మి పిలుపునిచ్చారు. శనివారం యనమలకుదురులో ఇందుకు సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించారు. మాజీ రాష్ట్ర కార్యదర్శి రమాదేవి, రాష్ట్ర అధ్యక్షులు శ్రీదేవి, పాల్గొని దిశానిర్దేశం చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షుడు వాలిమ, జయలక్ష్మి, భవానీ తదితరులు పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడలు అవసరం

క్రీడా పోటీలను వీక్షిస్తున్న ఉపకులపతి వెంకటేశ్వరరావు, ప్రోవైస్ ఛాన్సలర్ రత్నప్రసాద్

కానూరు, న్యూస్‌టుడే : క్రీడలతో శారీరక దారుఢ్యంతోపాటు, క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తిని పెంచుకోవచ్చని సిద్ధార్థ డీమ్డ్ విశ్వవిద్యాలయం ఉపకులపతి పి.వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా విశ్వవిద్యాలయంలో క్రీడలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధ్యాన్‌చంద్ జయంతిని జాతీయ క్రీడా దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రో వైస్ ఛాన్సలర్ ఏవీ రత్నప్రసాద్, రిజిస్ట్రార్ రవిచంద్, సాయిబాబు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఉయ్యూరు, న్యూస్‌టుడే: హాకీ దిగ్గజం ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకొని శనివారం ఏజీఎస్‌జీఎస్ కళాశాల ఆధ్వర్యంలో 'జాతీయ క్రీడా దినోత్సవాన్ని' నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ శివనాథ్ ఆధ్వర్యంలో కళాశాల నుంచి కూడలి వరకు విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కూడలిలో మానవహారాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి సత్యనారాయణ, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బుచ్చిరెడ్డి, పీడీ చంద్రబాబు, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ గిరిప్రసాద్, గోపిచంద్ తదితరులు పాల్గొన్నారు.

ఉయ్యూరు కూడలిలో విద్యార్థుల మానవహారం

మహిళ ఆత్మహత్యాయత్నం

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: ఓ వ్యక్తి తరచూ మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని మహిళ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన గన్నవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం మేరకు.. వీఎన్‌పురానికి చెందిన ఓ మహిళ కూరగాయల దుకాణం నడుపుతున్నారు. ఓ వ్యక్తి అసభ్యంగా ప్రవర్తించాడు. ఈ క్రమంలో వాగ్వాదం చోటుచేసుకుంది. వినియోగదారుల సౌకర్యార్థం రైతుబజారు అధికారులు దుకాణాన్ని నిలిపివేశారు. దీంతో మనస్తాపానికి గురైన మహిళ పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. చికిత్సకు సమీప ఆసుపత్రికి తరలించగా ప్రస్తుతం ఆమె పరిస్థితి నిలకడగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

గొలుసు మాయంపై ఫిర్యాదు

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: గన్నవరం రాయ్‌నగర్‌లోని ఓ ప్రైవేట్ వసతిగృహంలో బంగారు గొలుసు కనిపించడం లేదని ఓ యువతి పోలీసులకు శనివారం ఫిర్యాదు చేసింది. హాస్టల్‌లో ఈనెల 9న బాధితురాలి బంగారు గొలుసు తెగిపోవడంతో భద్రపరచమని తోటి యువతికి ఇచ్చింది. తిరిగి ఇవ్వమని బాధితురాలు అడగడంతో అది కనిపించలేదు. బాధితురాలు ఉండే గదిలోని ఆరుగురిని ఆరా తీసిన పోలీసులు చోరీ జరిగినట్లు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు.

భర్తపై భార్య దాడి.. కేసు నమోదు

పెనమలూరు, న్యూస్‌టుడే: గంగూరు చేపలకుండీల వద్ద నివసించే గజ్జలకొండ ప్రసాద్, దేవి దంపతులు. వారు అపార్ట్‌మెంట్‌లో వాచ్‌మెన్‌లుగా పని చేస్తుంటారు. ప్రసాద్ మద్యానికి బానిసై భార్యను వేధింపులకు గురి చేస్తున్నాడు. శుక్రవారం రాత్రి దంపతుల మధ్య గొడవ జరిగింది. దీంతో విసిగి పోయిన దేవి భర్తపై చాకుతో దాడి చేసింది. ఈ మేరకు భర్త శనివారం పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేశారు.

ఘనంగా ఎరుపు వర్ణ దినోత్సవం

ఎరుపు రంగుల దుస్తుల్లో చిన్నారులు

ఉయ్యూరు, న్యూస్‌టుడే: స్థానిక ఎం.కె.విద్యాసంస్థలో శనివారం పాఠశాల డైరెక్టర్ ఎం.కె.బాబు నేతృత్వంలో 'ఎరుపు వర్ణ దినోత్సవం'ను ఘనంగా నిర్వహించారు. పాఠశాల గదులను ఎరుపు వర్ణ వస్తువులతో అలంకరించారు.

మాంసం, చేపల దుకాణాలు తెరవొద్దు

కంకిపాడు, న్యూస్‌టుడే : కంకిపాడులో డయేరియా వ్యాప్తిని దృష్టిలో ఉంచుకుని ఆదివారం మాసం, చేపలు, రొయ్యల దుకాణాలను మూసివేయాలని గ్రామ పంచాయతీ అధికారులు సంబంధిత వ్యాపారులకు శనివారం సూచించారు. కొన్ని రోజులపాటు మాంసాహారం, బయట పదార్థాలకు దూరంగా ఉండాలని.. కాచి చల్లార్చిన నీటిని తాగాలని చెప్పారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

STOCK MARKETలో
డబ్బులు సంపాదించడం ఎలా?
తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు సాధించడం ఎలా?
SEND "HI"
630 323 5744
for Free Pass
FREE SEMINAR
AUGUST 30th SUNDAY
11 am, 3 pm, 7 pm
ILAPURAM CONVENTION CENTRE
HANUMANPET, VIJAYAWADA
KRISHNA KAILAS
703 280 4888
703 280 5888

(c) eenadu

గుడివాడ

• గుడివాడ • పామర్రు • అవనిగడ్డ

సాంకేతిక అంశాలపై అవగాహన

ఘంటసాల, న్యూస్‌టుడే: తాడేపల్లిలో గ్రామ చిత్రపటాన్ని రంగవల్లులతో తీర్చిదిద్దిన బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థినులు శనివారం వ్యవసాయ రంగంలో సాంకేతిక ప్రాధాన్యతను రైతులకు వివరించారు. తెలియని వ్యవసాయ అంశాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డి.సుధారాణి, శాస్త్రవేత్తలు కె.రేవతి, ఎం.వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

గ్రామ చిత్రపటాన్ని పరిశీలిస్తున్న కేవీకే శాస్త్రవేత్తలు, రైతులు

రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే: మండలంలోని పలు గ్రామాలలో రూ.4.17 కోట్ల సాస్కీ నిధులతో చేపట్టనున్న బీటీ రహదారుల నిర్మాణాలకు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శంకుస్థాపన చేశారు. పోలిమెట్ల నుంచి పెంజెంద్రకు రూ.1.10 కోట్లతో, కౌతవరం నుంచి చేవేంద్రకు రూ.1.80 కోట్లతో, గాధేపూడి నుంచి ఎంఎన్‌కే రహదారికి రూ.57 లక్షలతో నిర్మించనున్న పనులకు ఆయన భూమిపూజ చేసి శిలాఫలకాలు ఆవిష్కరించారు. తెదేపా నేతలు పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రాము తదితరులు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

గుడివాడ: 89775 35999 పామర్రు : 80085 74684 అవనిగడ్డ: 80085 74679

గుడివాడ(సత్యనారాయణపురం), న్యూస్‌టుడే

? పట్టణంలోని సత్యనారాయణపురం స్లాటర్‌పేటలో ప్రాథమిక పాఠశాల సమీపంలో మంచినీటి పైప్‌లైన్ లీకై కొన్ని రోజుల నుంచి నీరు వృథాగా రోడ్డుపైకి వస్తోంది. పాఠశాల వెళ్లే చిన్నారులు బురదలో నడవాల్సి వస్తోంది. **-తోట వెంకట సుమన్, సత్యనారాయణపురం.** ✔ మరమ్మతులు చేపట్టి సమస్యను పరిష్కరిస్తాం. **- మున్సిపల్ సహాయ కమిషనర్ పి.శ్రీనివాసరావు**

నీరు లేక.. సాగు చేయలేక..

గుడివాడ, న్యూస్‌టుడే

గుడివాడ మండలంలో పలు గ్రామాలలో సాగునీరు అందక పొలాల్ని నాట్లు వేయకుండా బీళ్లుగా వదిలేశారు. మండలంలో మొత్తం 6281 హెక్టార్ల వ్యవసాయ భూమి ఉండగా దానిలో ఈ ఏడాది 5904 హెక్టార్లలో వరినాట్లు వేశారు. కానీ శేరీవేల్పూరులో సుమారు 150 ఎకరాలకు పైగా పొలాల్ని వదిలేశారు. బొమ్ములూరు, శేరీవేల్పూరు, సిద్ధాంతం, శేరీ దింటకుర్రు తదితర ప్రాంతాలలో సాగునీరు అందని పరిస్థితిని రైతులు ఎదుర్కొంటున్నారు. పొలాలు నెర్రెలిచ్చి పంట ఎండిపోతోంది. చాలా చోట్ల నీరులేక వెదజల్లిన పంట పొలాలు ఎండిపోతుంటే వదిలేస్తున్నారు. వాటిలో పశువులను విడిచి పెడుతున్నారు. మల్లాయపాలెం గ్రామ శివారు ప్రాంతాలలో బైపాస్ రోడ్డు వెంబడి ఇదే పరిస్థితి. సిద్ధాంతం అడ్డ రోడ్డులో ఓ రైతు చాలా దూరం నుంచి మోటారు ఇంజినుతో బోరు నీటిని తరలించే ప్రయత్నం చేస్తున్నారు. తీవ్ర ఎండ వేడిమికి పంటను తడపడానికి తోడిన నీరు గంటల వ్యవధిలోనే ఆరిపోతోంది. దీంతో పంట పొలాలు పూర్తిగా రంగు మారుతున్నాయి. పంటను కాపాడుకోలేక పోయినా కనీసం పంట బీమా చెల్లించి కొంత మేర నష్ట పరిహారం పొందవచ్చని వ్యవసాయ శాఖ అధికారులు ప్రచారం చేస్తున్నా రైతులు అంతగా ముందుకు రావడంలేదు. మండలంలో 1596 మంది రైతులు, 470 మంది కౌలు రైతులు మాత్రమే వారి 983 హెక్టార్ల పంటకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనకు ప్రీమియం చెల్లించారు.

బొమ్ములూరులో పొలంలో పశువుల మేత

మల్లాయపాలెంలో ఎండి పాడైన పొలం

పంట బీమా చేయించుకోవాలి

ఎల్‌నినో ప్రభావం వలన వర్షాభావ పరిస్థితులు, తీవ్ర ఎండలు నమోదవుతాయి. రైతులు పంటల రక్షణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. మోతాదుకు మించి ఎరువులు, పురుగు మందులు వాడకూడదు. రైతులంతా వారి పంటకు బీమా చేసుకొంటే కొంత మేర నష్టం నుంచి బయటపడే అవకాశం ఉంది. **- ఏడీఏ ఎస్.కవిత**

గంగానమ్మ ఆలయం ప్రారంభం

ఘంటసాల, న్యూస్‌టుడే: అచ్చెంపాలెంలో విశ్రాంత హెడ్ కానిస్టేబుల్ దాకినేని శాంతకుమార్ దంపతుల ఆధ్వర్యంలో రూ.20లక్షలతో గ్రామ దేవత గంగానమ్మ ఆలయాన్ని ఇటీవల నూతనంగా నిర్మించారు. శనివారం ఆలయాన్ని దాతలు ప్రారంభించారు. ఆలయంలో గ్రామదేవత గంగానమ్మ విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. దాతల్ని ఎస్సై వేమన చందన, మాజీ సర్పంచి గాజుల నాగశ్రీనివాసరావు, గ్రామ ప్రముఖులు వెంకట మోహనరావు, రామకృష్ణ, సుబ్బారావు, ప్రసాద్, శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు సత్కరించారు.

శాంతకుమార్ దంపతులను సత్కరిస్తున్న ఎస్సై వేమన చందన, నాగశ్రీనివాసరావు

జ్యోతిర్మయికి అభినందనలు

మొవ్వ(కూచిపూడి), న్యూస్‌టుడే : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని భౌతికశాస్త్ర విభాగంలో పరిశోధన చేసి, పీహెచ్‌డీ పట్టా పొందేందుకు అర్హత సాధించిన మొవ్వ వీఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ఫిజిక్స్ అధ్యాపకురాలు జి.జ్యోతిర్మయి గౌరిని కళాశాల అధ్యాపకులందరూ శనివారం అభినందించారు.

ఉత్తమ సేవలకు సన్మానం

చల్లపల్లి: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చల్లపల్లి సబ్ బ్రాంచ్ ఛైర్మన్‌గా ఉత్తమ సేవలందిస్తున్న నడకుదురు లీలాబ్రహ్మేంద్రను జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ శనివారం మచిలీపట్నంలో సన్మానించారు. రక్తదాన శిబిరాలను నిర్వహించడం, అందిస్తున్న సేవలకు గుర్తింపుగా అభినందించారు. రెడ్‌క్రాస్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ డి.ఆర్.కె.ప్రసాద్, కార్యదర్శి భవిరి శంకరనాథ్ పాల్గొన్నారు.

లీలాబ్రహ్మేంద్రను సన్మానిస్తున్న కలెక్టర్ డి.కె.బాలాజీ

విద్యార్థులకు ఆత్మ విశ్వాసం అవసరం

మాట్లాడుతున్న ఉమారాణి, చిత్రంలో అధ్యాపకులు

మొవ్వ(కూచిపూడి), న్యూస్‌టుడే : విద్యార్థుల సర్వముఖాభివృద్ధికి విద్యాబుద్ధులతో పాటు ఆత్మ గౌరవం, విశ్వాసం ఎంతో అవసరమని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.ఉమారాణి అన్నారు. మొవ్వ వీఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో శనివారం విద్యార్థులకు నిర్వహించిన కార్యశాలలో ఆమె పాల్గొని మాట్లాడారు. పీఎం ఉష కోఆర్డినేటర్ టి.వి.రాంబాబు, ప్రోగ్రాం సమన్వయకర్త జగదాంబిక, కేర్ అండ్ షేర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యురాలు ఎం.కవిత, వైస్ ప్రిన్సిపల్ రోజలిండ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గుంటూరు తరలివెళ్లిన తెదేపా నాయకులు

అవనిగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: గుంటూరులో శనివారం జరిగిన ఎమ్మెల్సీ వర్ల రామయ్య అభినందన సభకు తెదేపా ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు మాచవరపు ఆదినారాయణ ఆధ్వర్యంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. పులిగడ్డలోని టోల్‌ప్లాజా వద్ద ఇతర తెదేపా నాయకులతో కలసి వెళ్లారు.

భూములు రీసర్వే చేసి పట్టాలు ఇప్పిస్తా: ఎమ్మెల్యే వర్ల

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కుమార్‌రాజా

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే : గుర్విందపల్లి సొసైటీ భూములను ఎవరు తీసుకోరని, మళ్లీ రీసర్వే చేయించి, మీ భూములకు పట్టాలు ఇప్పిస్తానని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా దళితులకు అభయం ఇచ్చారు. తోట్లవల్లూరు మండలంలోని గుర్విందపల్లి గ్రామంలో రెవెన్యూ అధికారులు, సొసైటీ సభ్యులతో కలిసి లంక భూములను ఆయన శనివారం పరిశీలించారు. కలెక్టర్‌తో మాట్లాడి మూడు నెలల తర్వాత రీసర్వే చేసి సొసైటీ రైతులందరికీ పట్టాలు ఇచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వ భూములను అక్రమంగా లాక్కోవడానికి ప్రయత్నం చేస్తే కూటమి ప్రభుత్వం చూస్తు ఊరుకోదన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ కుసుమ కుమారి, ఆర్డీవో కార్యాలయం సర్వేయరు సురేష్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా మాతృభాషా దినోత్సవం

గుడివాడ ఆంధ్రకేసరి పాఠశాలలో..

అవనిగడ్డ గ్రామీణం: పులిగడ్డలోని గురుకులంలో..

అవనిగడ్డ గాంధీక్షేత్రంలో..

గుడివాడ, న్యూస్‌టుడే: ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు బాలికోన్నత పాఠశాలలో మాతృభాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవం గుడివాడ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, ఆటల పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు. సంఘ అధ్యక్షుడు గంటా చంద్రశేఖర్, కేదార్, తిరుపతి రెడ్డి, కార్యదర్శి లక్ష్మీ నారాయణ రెడ్డి, కోశాధికారి బాలభాస్కర్ పాల్గొన్నారు.

మోపిదేవి, న్యూస్‌టుడే: మోపిదేవి గురుకుల పాఠశాలలో మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా జరిపారు. తెలుగు ఉపాధ్యాయులను సత్కరించి బహుమతులు అందించారు. పెదప్రోలులో కాసుల పురుషోత్తమ కవి విగ్రహానికి పూలమాలలు వేశారు.

కూచిపూడి కళాపీఠం ఆవరణలో తెలుగుతల్లి విగ్రహానికి పూలమాల వేస్తూ...

కమ్మనమోలు జడ్పీ పాఠశాలలో.

కోడూరు: కోడూరులోని లక్ష్య ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో మాతృభాషా దినోత్సవాన్ని శనివారం పాఠశాల డైరెక్టర్ విస్సంశెట్టి శివనాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు పలు అంశాలను ప్రదర్శించారు. విద్యార్థులు చిన్ననాటి నుండే పొదుపును అలవాటు చేసుకోవడం ద్వారా భవిష్యత్‌పై భరోసాను సాధించవచ్చని కోడూరు తపాలాశాఖ సహాయకులు ప్రకాష్ విద్యార్థులకు సూచించారు.

గుడ్లవల్లేరు: కౌతవరం జడ్పీ హైస్కూల్‌లో గిడుగు చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. విద్యార్థులకు వ్యాసరచన, క్రీడా పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు. డైట్ అధ్యాపకురాలు రాజ్యలక్ష్మి, ఉపాధ్యాయులు కె.వెంకట్రావ్, కె.లక్ష్మీశ్రీనాథ్ పాల్గొన్నారు.

నాగాయలంక: తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా కమ్మనమోలు జడ్పీ పాఠశాలలో బాలలకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

మొవ్వ(కూచిపూడి), న్యూస్‌టుడే : మొవ్వ వీఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విజయవాడలోని ఎస్ఎస్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగాధిపతి డాక్టర్ కె.వి.శాంతకుమారి పాల్గొని మాట్లాడారు. పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శాంతకుమారి

తెలుగు ఉపాధ్యాయులు విశ్వనాథుని శ్రీనివాసులు గిడుగు రామ్మూర్తి చేసిన కృషిని, ఉపాధ్యాయులు టి.విశాలి, శంకరరావు, తెలుగు భాషా దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు.

కూచిపూడి: పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, శ్రీసిద్ధేంద్ర యోగి కూచిపూడి నాట్య కళాపీఠంలో తెలుగు భాషా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. కళాపీఠం వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ చింతా రవి బాలకృష్ణ, ఐటీసీ విశ్రాంత ఉద్యోగి పసుమర్తి ఉదయభాస్కర్ తెలుగు తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు. అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

చల్లపల్లి, న్యూస్‌టుడే: చల్లపల్లి మండలం మేకవారిపాలెం సొసైటీ ఛైర్‌పర్సన్ గుత్తికొండ వంశీకృష్ణ సతీమణి యార్లగడ్డ శ్రీజ పుట్టినరోజు సందర్భంగా స్థానిక సీయోను వృద్ధాశ్రమంలో శనివారం అన్నదానం జరిగింది. అవనిగడ్డ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి విక్కుర్తి శ్రీనివాసరావు కేక్ కోసి భోజనం వడ్డించారు. టీడీపీ నేతలు పాల్గొన్నారు.

మాదకద్రవ్య రహిత సమాజంపై అవగాహన

గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే: స్థానిక ఎస్ఆర్‌జీఈసీలో ప్రథమ సంవత్సరం విద్యార్థులకు నిర్వహిస్తున్న దీక్షారంభ్ కార్యక్రమంలో భాగంగా శనివారం మాదకద్రవ్య రహిత సమాజం, లింగ సమానత్వం, మానసిక వికాసం వంటి అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. సైకాలజిస్ట్ కౌన్సెలర్ జాస్తి రాజేశ్వరి, పొట్లూరి వంశీకృష్ణలు మాట్లాడారు. ప్రిన్సిపల్ బి.కరుణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పాగోలులో పొలం బడి

చల్లపల్లి, న్యూస్‌టుడే: చల్లపల్లి మండల వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పాగోలు గ్రామంలో శనివారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఏవో కె.మురళీకృష్ణ మాట్లాడుతూ మిత్ర కీటకాలను సంరక్షించాలని సూచించారు. రైతులు స్వయం నిర్ణయాధికారాలు తీసుకునేలా వ్యవసాయ విజ్ఞానం పెంపొందించుకోవాలని తెలిపారు. వీఏఏ కె.శ్రీనివాసరావు, రైతులు పాల్గొన్నారు.

పాల్గొన్న ఏవో మురళీకృష్ణ, రైతులు

కార్మికునికి జనసేన ఆర్థిక సాయం

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ కార్మిక నగర్‌కు చెందిన షేక్ చిన్న నాగూర్ వలీ ఇటీవల తీవ్ర అనారోగ్యం పాలవడంతో జనసేన నేత సయ్యద్ నజీర్, వీర మహిళలు కలసి రూ.11 వేలను సంధు పవన్ చేతుల మీదుగా శనివారం అందించారు. పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు.

శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తుల రద్దీ

గుడివాడ(సత్యనారాయణపురం), న్యూస్‌టుడే: పట్టణంలోని జగన్నాథపురం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రావణమాసం సందర్భంగా ఉదయం నుంచే భక్తులు స్వామివారిని అధిక సంఖ్యలో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈవో కందుల గోపాలరావు, ధర్మకర్తల మండలి ఛైర్మన్ లింగం చిట్టిబాబు, సభ్యులు పర్యవేక్షించారు.

సొంత నిధులతో పూడిక తొలగింపు

కూచిపూడి, న్యూస్‌టుడే : కూచిపూడి బ్రాంచి పంట కాల్వలో బార్లపూడి నీటి సంఘం అధ్యక్షుడు తాతినేని పూర్ణచంద్రరావు తన సొంత నిధులతో పూడిక తీయించారు. మొవ్వ మండలంలోని కూచిపూడి, పెదపూడి గ్రామాల్లోని రైతులకు అవసరమైన బార్లపూడి బ్రాంచి పంట కాల్వలో స్థానికులు వేసిన వ్యర్థాలతో పూడిక పేరుకుంది. దాంతో సాగునీరు పారుదల లేక దుర్వాసన వస్తోంది. ఈ నేపథ్యంలో కూచిపూడి జగనన్న కాలనీ వద్ద నుంచి పెదపూడి వరకూ కాల్వలో పూడికను తీయించారు.

బాధితులకు ఆర్థిక సాయం

పామర్రు, న్యూస్‌టుడే : స్థానిక నియోజకవర్గ తెదేపా కార్యాలయంలో శనివారం పీ- 4 పథకంలో భాగంగా ఇద్దరు బాధితులకు ఎమ్మెల్యే కుమార్‌రాజా ఆర్థిక సాయం అందించారు. నియోజకవర్గ పరిధిలోని తోట్లవల్లూరుకు చెందిన గంద్రపు చిన తల్లికి రూ.5 వేలు, మేముల మడకు చెందిన బాబూజీకి రూ.5 వేలు ఇచ్చారు.

మండలాన్ని ప్రగతి పథంలో నడపాలి

ఘంటసాల, న్యూస్‌టుడే: ఐక్యంగా అందరి భాగస్వామ్యంతో ఘంటసాల మండలాన్ని ప్రగతి పథంలో నడిపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ వేమూరి రజనీకుమారి అన్నారు. శనివారం ఘంటసాల ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో డి.సుబ్బారావు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో తాగునీటి అవసరాలు తీర్చేందుకు కృషి చేయాలన్నారు. ఏవో డి.అనూష మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులలో రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలన్నారు. సెప్టెంబరు 24వ తేదీతో జడ్పీటీసీ, ఎంపీటీసీల పదవీకాలం ముగియనుండడం, ఆఖరి సర్వసభ్య సమావేశం కావడంతో ప్రజాప్రతినిధులు, అధికారులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు బి.విజయప్రసాద్, ఎస్సై వేమన చందన, డిప్యూటీ ఎంపీడీవోలు కె.వెంకటేశ్వరరావు, వై.శివరామప్రసాద్, ఎంఈఓలు ఎన్.శివశంకరరావు, మహ్మద్ మోమిన్, జడ్పీటీసీ సభ్యుడు తుమ్మల మురళీకృష్ణ, వైస్ ఎంపీపీలు మాడెం నాగరాజు, కుంపటి నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధుల్ని సత్కరిస్తున్న అధికారులు

ఆలయ ధర్మకర్తల కమిటీ ప్రమాణ స్వీకారం

కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

గుడివాడ(సత్యనారాయణపురం): బంటుమిల్లి రోడ్డులోని శ్రీవీరాంజనేయ స్వామి ఆలయ నూతన ధర్మకర్తల కమిటీ ప్రమాణ స్వీకారం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సమక్షంలో శనివారం జరిగింది. ధర్మకర్త తుమ్మలపల్లి పరేష్‌తో పాటు 10మంది సభ్యులు ప్రమాణం చేశారు. ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈవో యార్లగడ్డ వాసు, యలవర్తి శ్రీనివాసరావు, తెదేపా నాయకులు పంద్రాజు సాంబయ్య, చేకూరి జగన్మోహనరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

సునీతకు సత్కారం

కోడూరు, న్యూస్‌టుడే: కోడూరు రెండో వార్డు సెగ్మెంట్ ఎంపీటీసీగా 2021 ఎన్నికల్లో జనసేన తరఫున పోటీ చేసిన కోడూరుకు చెందిన జనసేన పార్టీ కృష్ణాజిల్లా కార్యదర్శి కొండవీటి సునీతను పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మంగళగిరిలో ఘనంగా సత్కరించారు. అప్పట్లో ఎన్నికల్లో పవన్‌కల్యాణ్ ఇచ్చిన ధైర్యంతోనే పోటీ చేసినట్లు ఆమె ఈసందర్భంగా చెప్పారు. గెలవకపోయినా పార్టీలో సేవలను గుర్తించి సత్కరించడం సంతోషంగా ఉందని ఆమె అన్నారు.

సన్మానిస్తున్న మంత్రి మనోహర్

'ఇంటింటికీ తెలుగుదేశం'లో అవనిగడ్డకు జిల్లా ప్రథమ స్థానం

అవనిగడ్డ, న్యూస్‌టుడే: తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో అవనిగడ్డ నియోజకవర్గానికి రాష్ట్ర స్థాయిలో 7వ స్థానం, జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం దక్కింది. నియోజకవర్గ ఇన్‌ఛార్జి విక్కుర్తి శ్రీనివాసరావు చూపిన చొరవను రాష్ట్ర నాయకత్వం శనివారం ప్రశంసించింది. పార్టీ జిల్లా అధ్యక్షుడు గురుమూర్తి రెండు రోజుల క్రితం అవనిగడ్డ కార్యాలయానికి వచ్చి విక్కుర్తిని ప్రత్యేకంగా అభినందించారు.

బడి పిల్లల రాకపోకలకు ఉపాధ్యాయుల చొరవ

పాఠశాల నుంచి ఆటోల్లో ఇళ్లకు వెళుతున్న చిన్నారులు

అవనిగడ్డ, న్యూస్‌టుడే: ఏకరూప దుస్తులు ధరించి ఆటోలో వెళ్లబోతున్న ఈ విద్యార్థులు చదివేది అవనిగడ్డ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో. దూరం నుంచి వచ్చే విద్యార్థుల కోసం ఉపాధ్యాయులు రెండు ఆటోలు ఏర్పాటు చేశారు. ఉదయం తీసుకురావడం, సాయంత్రం తిరిగి తీసుకువెళ్లి ఇళ్ల వద్ద దింపడం కోసం రెండు రూట్లలో ఈ ఆటోలు ఏర్పాటు చేసి, ఒక్కొక్క ఆటోకు నెలకు రూ.10 వేలను ఉపాధ్యాయులు ఐదుగురు రూ.4 వేల చొప్పున విరాళంగా ఇస్తున్నారు. వీరిని చూసి మరో ఉన్నత పాఠశాలలో కూడా ఒక ఆటో ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయులు చేస్తున్న మంచి పనిని అందరూ అభినందించాల్సిందే.

అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి అండ

చల్లపల్లి, న్యూస్‌టుడే: చల్లపల్లి పడమర వీధి బీసీ కాలనీలో జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన నిరుపేద గొరిపర్తి శ్రీనివాసరావు కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా నిలిచింది. శనివారం అవనిగడ్డ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి విక్కుర్తి శ్రీనివాసరావు రూ.10వేలు నగదు సాయమందించారు. కుమార్తెల విద్యకు సహాయం అందిస్తానన్నారు. చల్లపల్లి మాజీ ఉప సర్పంచి ముమ్మనేని నాని రూ.5వేల నగదు, నిత్యావసర సరకులు అందజేశారు. మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, నేతలు కొల్లూరు వెంకటేశ్వరరావు, కృష్ణకుమారి, బోలెం నాగమణి, స్వప్న, రావెళ్ల ఉదయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సరకులు అందజేస్తున్న నేతలు

క్రీడల్లో రాణిస్తే భవిత మెరుగు

మోపిదేవి, న్యూస్‌టుడే: క్రీడలు, ఆటల్లో రాణిస్తే ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ కోటా ఉంటుందని, ఆ దిశగా విద్యార్థులు ఆసక్తి చూపాలని ఎంఈవో-2 ఆలా వెంకటరమణ, గురుకుల పాఠశాల ప్రధానాచార్యులు వీరరవి పేర్కొన్నారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని శనివారం ఘనంగా జరిపారు. క్రీడాకారులకు బహుమతులను అందించారు.

విద్యార్థికి బహుమతి అందిస్తున్న ప్రధానాచార్యులు

గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే: స్థానిక వీవీ ఫార్మసీ కళాశాలలో శనివారం జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించారు. క్రీడల ప్రాముఖ్యతను ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.లక్ష్మణరావు వివరించారు. క్రీడా పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఎస్ఆర్‌జీఈసీ పీడీ పూజిత, టి.బాలకృష్ణ, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

విజేతలైన విద్యార్థులతో ప్రిన్సిపల్ లక్ష్మణరావు

జనసేన కార్యకర్త కుటుంబానికి సాయం

ఆర్థిక సాయం అందజేస్తున్న మండలి వెంకట్రామ్

నాగాయలంక: టి.కొత్తపాలెం గ్రామానికి చెందిన జనసేన పార్టీ కార్యకర్త బండ్రెడ్డి బాలకృష్ణ ఇటీవల మృతి చెందారు. కుటుంబ సభ్యులను శనివారం మండలి వెంకట్రామ్ పరామర్శించారు. తన వంతుగా రూ.10 వేలు, టి.కొత్తపాలెం గ్రామ యువత తరపున రూ.55 వేలు అందజేశారు. డీసీ ఛైర్మన్ బండ్రెడ్డి నాగమల్లికార్జునరావు, బండ్రెడ్డి హరి, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

మొవ్వ(కూచిపూడి), న్యూస్‌టుడే : మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సెప్టెంబరు 12న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని మండల న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్, జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ గండిపోము బుల్లెమ్మ తెలిపారు. మొవ్వ కోర్టు ఆవరణలో న్యాయవాదులు, పోలీసు అధికారులతో ఆమె సమావేశమై మాట్లాడారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి, న్యాయవాదులు, పోలీసులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జడ్జి గండిపోము బుల్లెమ్మ

సీపీఎం నాయకుడు హాతీరాముడు మృతి

ఘంటసాల, న్యూస్‌టుడే: తెలుగురావుపాలేనికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు జటావతు హాతీరాముడు(60) గుండెపోటుతో శనివారం మృతిచెందారు. ఈయన దివంగత మాజీ సర్పంచి జటావతు రెడ్డికి రెండవ కుమారుడు. హాతీరాముడుకు భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. మాజీ ఎమ్మెల్యే పాటూరు రామయ్య, సీపీఎం జిల్లా నాయకుడు శీలం నారాయణరావు, వాకా రామచంద్రరావు, శంకర్‌నాయక్, కరీముల్లా, బాలాజీ నాయక్, తదితరులు నివాళులర్పించారు.

హాతీరాముడు (పాత చిత్రం)

బైండోవర్ ఉల్లంఘించిన వ్యక్తికి రిమాండ్

నాగాయలంక, న్యూస్‌టుడే: మండలంలోని నాలి గ్రామానికి చెందిన నాయుడు నాగబసవయ్యకు గతంలో నేర చరిత్ర ఉంది. ఈ క్రమంలో ఎటువంటి నేరానికి పాల్పడకుండా ఉండేందుకు ఎస్సై కె.రాజేష్ ఈ నెల 8వ తేదీన నాగాయలంక ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ సీహెచ్ వీరాంజనేయ ప్రసాద్ ముందు అతడిని హాజరు పరిచారు. ఆరు నెలలపాటు మంచి ప్రవర్తనతో ఉండాలని రూ.2 లక్షలు బాండ్‌పై బైండోవర్ చేశారు. అయితే బాండ్ నిబంధనలను ఉల్లంఘించి ఈ నెల 26వ తేదీన మరోసారి నేరానికి పాల్పడినందున ఎస్సై కేసు నమోదు చేశారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని శనివారం నాగాయలంక తహసీల్దారు సీహెచ్ వీరాంజనేయ ప్రసాద్ ఎదుట హాజరు పరచగా 6 నెలల వరకు నెల్లూరు సెంట్రల్ జైలుకు రిమాండ్ విధించారని ఎస్సై రాజేష్ తెలిపారు. ఎవరైనా బైండోవర్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

(c) eenadu

EENADU eClassifieds

AUTO

VEHICLES WANTED

వాహనాలు అద్దెకు కావలెను
(CNG / Electrical / Diesel)
విజయవాడ, గుంటూరు, తెనాలి, మచిలీపట్నం, భీమవరం, విస్సన్నపేట, ఏలూరు పట్టణాలలో ప్రముఖ 3PL కంపెనీకి నెలవారీ అద్దె ప్రాతిపదికన క్రింద పేర్కొనబడిన 40 వాహనాలు కావలెను.
TATA Ace Vehicles
Dost Type Vehicles
APE Vehicles
సంప్రదించండి:
9581234400
8297011234

CAR DECORS

ఏలూరు, సత్రంపాడు
శ్రీ కార్ టెక్
కార్ యాక్సరీస్, స్పేర్ పార్ట్స్, టైర్స్, మెకానిక్ షాపులోని మిషనరీ, ఫర్నీచర్, షెడ్డుతో సహా విడివిడిగా అమ్మబడును.
94949 43355

BUSINESS SERVICES

పాత క్రీమ్ సపరేటర్స్ (పాల మిషన్లు) ఎంత పాతవి అయినా, ఏకండీషన్‌లో ఉన్నను కొనబడును. ✆ 78149 95153, 98663 69669.

VZA, లబ్బీపేట పైడయ్యవీధి శ్రీ పద్మశాలీయ కళ్యాణమండపం నూతన హంగులతో కారు పార్కింగ్ సౌకర్యంతో కలదు. ఈవెంట్ మేనేజర్స్ కూడా సంప్రదించగలరు. ✆ 98496 13382.

కార్తికేయ ఎకో క్యారీ బ్యాగ్స్: మావద్ద అన్ని రకాల క్యారీబ్యాగ్స్‌తో బాటు బయో క్యారీ బ్యాగ్స్ కూడా లభించును. మెడికల్ షాప్స్‌కు బల్క్‌గా సప్లై కలదు. ✆ 98667 84021

BUSINESS OFFER

ఫ్రీ లాంచింగ్ ప్రొడక్ట్ బేసిడ్ ఇన్వెస్ట్‌మెంట్, బైనారి బిజినెస్ కాన్సెప్ట్ స్త్రీ/ పు. నిరుద్యోగులు, MLM, మార్కెటింగ్ లీడర్స్ లక్షల్లో వీక్లీటీమ్ సంపాదన. ✆ 7013203996.

FOR SALE

విజయవాడ పాత గవర్నమెంట్ హాస్పిటల్ వెనుక హనుమాన్‌పేట ఆంధ్రరత్న రోడ్‌లోని అన్నపూర్ణ నిలయంలో 30గ|| 1st ఫ్లోర్ (కమర్షియల్) అమ్మబడును. 94900 68681.

PACKERS & MOVERS

Tirumala Packers & Movers an ISO 9001:2015 Certified Co. Household Goods Shifting any time any where ✆ 97043 64389.

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA
BONDS
BUY & SALE
KAMESH
92 92 15 15 15

WATER PROOFING

Tarun Slab Leakage Work ★ 25yrs Exp. ★ 5yr Waranty ★ Bathroom Leakage Grouting Epoxy Works ✆ 94940 02285, 99516 07504.

EDUCATION

HOME TUITIONS

Sri Gayathri Tutions, 3rd to Intermediate, CBSE & State, IIT online & offline. Contact : 90141 40690.

Victory Online & Home Tuitions LKG to PG ★ All Subjects NEET, IIT Tutors available. Ph: 99898 94322

ప్రత్యూష (ఆన్‌లైన్ & హోమ్) ట్యూషన్స్ LKG to PG All Objective సబ్జెక్ట్స్. NEET, IIT ట్యూటర్స్‌కు. ✆ 92900 05677, 74165 35749.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

FINANCIAL SERVICES

లేక్‌ల్యాండ్ కంపెనీ - అన్నిలోన్లు ప్రాపర్టీ, LAP, బిజినెస్, వ్యవసాయ, టేకోవర్ పర్సనల్, గ్రూప్ లోన్లు @ 7% వడ్డీ. ఏజెంట్లు కావలెను. మంచి కమీషన్. 8961920779

మీ ఇళ్ళు బిల్డింగ్స్ కాంప్లెక్స్‌ల మీద తనఖా పద్ధతిలో రూ.1 వడ్డీకి ఫైనాన్స్ ఇప్పించబడును. వేరే ఏ బ్యాంకులో ఉన్ననూ విడిపించబడును. ✆ 83099 11995

HOME NEEDS

PEST CONTROL

Tarun Pest ★25yrs Exp. 5yrs Warranty ★ Smell Less ★ Bayers Chemical (Pest & Other Insects Control). ✆ 94940 02285, 99516 07504.

INDUSTRY

MACHINERY FOR SALE

SALE
- Fully Operating Electric Cable & Wire Manufacturing Plant
- Complete set of Machinery & Equipment
- Excellent Working Condition
- Ready for Immediate Production

Palakol, Contact
94901 10560
94406 14638

REAL ESTATE

VJA-HYD-NH65కి ఇరువైపులా & లోపల భూములు, అమరావతి రాజధాని పరిధిలో భూములు కొనదలచినవారు సంప్ర. ✆ 93906 13689

CRDA ప్లాట్స్, డూప్లెక్స్‌విల్లాస్@ ఔటర్‌రింగ్‌రోడ్డు, వెస్ట్‌బైపాస్, గన్నవరం ఎయిర్‌పోర్ట్ సమీపంలో IT, Edu, మెడికల్ HUB, లోన్ సౌకర్యంకలదు. ✆ 98490 79557

FLAT FOR SALE

KANURU

కానూరు ఉమాశంకర్‌నగర్ 3వలైన్ గ్రూప్‌హౌస్ D.No. 5-640 1st ఫ్లోర్‌లో 621 Sft. గల డబుల్ బెడ్‌రూం ఫ్లాట్ అమ్మబడును. ✆ 89775 78455.

3BHK న్యూ డీలక్స్ ఫ్లాట్స్ అన్నిసౌకర్యాలతో 100% బ్యాంక్‌లోన్‌తో గృహప్రవేశానికిసిద్ధంగా కలవు. బల్లెంవారివీధి, కానూరు ✆ 97017 98726, 89196 79256

3 BHIK & 4 BHK
2500 Sft Floorwise LUXURY FLATS for SALE
Amaravathi Colony, Near Kennedy School, Kanuru.
✆ 7075017255
9348644833

న్యూ 3BHK ఇండిపెండెంట్ (E/F) ఫ్లాట్స్ గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. నారాయణ స్కూల్ దగ్గర, కానూరు, విజయవాడ. ✆ 81215 13191, 94915 85282

కానూరు మురళీనగర్ అక్షయ మెడోస్‌లో New 3 BHK Flats వెస్ట్ 1400 Sft. కబోర్డ్స్‌తో రూ. 55 లక్షలు. ✆ 89195 70872, 96428 47736.

TADIGADAPA

తాడిగడప, బందరు రోడ్డుకు చేరువలో ఫుల్లీ ఫర్నిష్డ్ తూర్పు ఫేసింగ్ 3BHK (1450 S.ft.) Flat అమ్మకం. స్పేసియస్ కార్ పార్కింగ్ ✆ 87900 13336

